

గజమాలతో బాలయ్యకు స్వాగతం



కొండారెడ్డి బురుజు వద్ద జరిగిన రోడ్‌షోకు తరలివచ్చిన బాలయ్య అభిమానులు

- తేల్చుకునే సమయం ఆసన్నమైంది
- సొంత బాబాయిని చంపినవాళ్లను రక్షిస్తున్నది జగనే
- తల్లిని, చెల్లిని గెంటేసిన జగన్.. మహిళలకు ఏం మేలు చేస్తాడు
- వైసీపీ పాలనలో దళితులపై పెరిగిన దాడులు
- టీడీపీతోనే ముస్లింల సంక్షేమం
- కర్నూలు రోడ్‌షోలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ
- రోడ్‌షో, బహిరంగ సభకు పోటెత్తిన జనం
- అడుగడుగునా బాలయ్యకు జననీరాజనం
- కొండారెడ్డి బురుజు సర్కిల్‌లో జై బాలయ్య నినాదాలు

అభివృద్ధా.. అరాచకమా..?



అభిమానులకు అభివాదం



ప్రసంగిస్తున్న నందమూరి బాలకృష్ణ



బాలకృష్ణను చూస్తూ చేతులు ఊపుతున్న చిన్నారులు, మహిళలు

కర్నూలు, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి)/ కర్నూలు అర్బన్ : విజనరీ ఉన్న చంద్రబాబు కావాలా... అరాచక పాలన సాగిస్తున్న జగన్ కావాలా అని సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. అరాచక పాలన సాగిస్తున్న జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ఓటు అస్త్రాన్ని సంధించాలని.. ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రానికి వెళ్లి సైకిల్ గుర్తుపై ఓటు వేసి టీడీపీని గెలిపించాలని ఆయన కోరారు. స్వర్ణాంధ్ర సాకార యాత్రలో భాగంగా బాలయ్య సోమవారం కర్నూలు నగరంలో రోడ్‌షో నిర్వహించారు. పూలబజారు, అమ్మవారిశాల, గడియారం ఆసుపత్రి, పెద్ద మార్కెట్, పాత బస్టాండు మీదుగా కొండారెడ్డి బురుజు సర్కిల్ వరకు రోడ్ షో సాగింది. బాలకృష్ణ, ప్రముఖ పారిశ్రామికవేత్త, రాజ్యసభ మాజీ ఎంపీ టీజీ వెంకటేశ్, కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్, ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లుతో కలిసి బాలయ్య నిర్వహించిన రోడ్‌షోకు అనూహ్య స్పందన లభించింది. అడుగడుగునా ప్రజలు నీరాజనం పలికారు. రోడ్లన్నీ జనసందడితో కనిపించాయి. ఇళ్లు, మిద్దెలపై నుంచి జనం బాలయ్యకు అభివాదం చేశారు. జై బాలయ్య అంటూ నినాదాలు చేశారు. కొండారెడ్డి బురుజు సర్కిల్‌కు యాత్ర చేరుకోగానే.. నగరం నలుమూలల నుంచి వచ్చిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నందమూరి అభిమానులు, జనసైనికులు, బీజేపీ కార్యకర్తలతో ఆ ప్రాంతం జనవరదైంది. జై బాలయ్య.. అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ పంచ్ డైలాగులు, పదునైన అస్త్రాలతో వైసీపీ ప్రభుత్వం, జగన్ విధానాలను ఎండగట్టారు. అభివృద్ధి జరగాలంటే.. చంద్రబాబు రావాలి.. విధ్వంసకర పాలకుడైన జగన్‌ను ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. బాలయ్య మాట్లాడుతుండగా హోరెత్తిన ఉత్సాహంతో ప్రజలు జోరు పెంచారు.

దళితులపై పెరిగిన దాడులు

వైసీపీ ప్రభుత్వం వచ్చాక దళితులపై దాడులు పెరిగాయని, వారి ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని బాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. కోవిడ్‌లో మాస్కు అడిగిన పాపానికి డా.సుధాకర్‌ను పిచ్చోడిని చేసి చంపారని, పెద్దిరెడ్డి అక్రమాలను ప్రశ్నించినందుకు జడ్జి రామకృష్ణను వేధించి అక్రమ కేసులు పెట్టి మానసికంగా వేధించారని, ప్రభుత్వ విధానాలను ప్రశ్నించిన దళితులకు శిరోముండనం చేయించారని దుయ్యబట్టారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు తన కారు డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరి చేశారని, ఇలా చెప్పుకుంటూ పోతే దళితులపై జరిగిన దాడులు ఎన్నో అని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం టీడీపీ ద్వారానే సాధ్యమన్నారు. ఆనాడు చంద్రబాబు ఎస్సీ వర్గీకరణ జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రధాని మోదీ హామీ ఇచ్చారని, చంద్రబాబు ప్రభుత్వం రాగానే ఎస్సీ వర్గీకరణ చేపడతామని తెలిపారు.

టీడీపీ ద్వారానే ముస్లింల అభ్యున్నతి

ముస్లింల అభివృద్ధి కోసం టీడీపీ కట్టుబడి ఉందని బాలకృష్ణ పేర్కొన్నారు. బీసీ-ఈపై ఎలాంటి అనుమానాలు వద్దన్నారు. ముస్లింలకు ఎనలేని గౌరవమిచ్చి మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సాయం అందించిన ఘనత టీడీపీది, చంద్రబాబుదేనన్నారు. హైదరాబాదులో, కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన గొప్పతనం చంద్రబాబుదే అన్నారు. ముస్లిం యువతులకు పెళ్లి చేస్తే దుల్హన్ పథకం కింద రూ.50వేలు ఇస్తే.. జగన్ వచ్చి రద్దు చేశారు. రంజాన్ తోఫాను ఆపేశాడు. ముస్లింలు కూడా గుర్తు పెట్టుకుని మంచి చేసే వారిని గెలిపించాలని ఈ జగన్‌ను ఓడించాలని పేర్కొన్నారు.

కర్నూలు నగరం అభివృద్ధి చేయగలిగే సత్తా- కమిట్మెంట్, ఉన్నత లక్ష్యాలు కలిగిన యువకుడు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీజీ భరత్‌ను, కర్నూలు ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజులను గెలిపించే బాధ్యత టీడీపీ శ్రేణులతోపాటు జనసైనికులు తీసుకోవాలని బాలకృష్ణ సూచించారు. రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేడ్కర్ మనకు ఓటు అనే అస్త్రాన్ని ఇచ్చారని,

ఎమ్మెల్యే అభ్యర్థి టీజీ భరత్, ఎంపీ అభ్యర్థి నాగరాజులను గెలిపించండి

ఆ అస్త్రాన్ని సరైన మార్గంలో సంధించి నగరం, రాష్ట్ర అభివృద్ధికి పాటుపడే టీడీపీ అభ్యర్థులు, టీడీపీని గెలిపించాలని, రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేయాలని బాలకృష్ణ సూచించారు. కర్నూలు రోడ్‌షోలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణకు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు గజమాలలతో సత్కరించారు. కొండారెడ్డి బురుజు సర్కిల్‌లో టీడీపీ జిల్లా అధ్యక్షుడు పి.తిక్కారెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర సహా పలువురు టీడీపీ నాయకులు శాలువలు, పూలబొకేలు ఇచ్చి అభినందించారు.

సీమ ప్రాజెక్టులకు ఆద్యుడు ఎన్టీఆర్

బీడు వారిన రాయలసీమ పల్లెలకు కృష్ణా జలాలు మళ్లించాలనే లక్ష్యంగా ఎన్టీఆర్ తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరి నగరి ప్రాజెక్టులకు శ్రీకారం చుడితే.. ఆ ప్రాజెక్టులు పూర్తి చేసిన ఘనత చంద్రబాబుదే అన్నారు. రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు టీడీపీ ప్రాజెక్టులకు ఎనలేని ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా దేశంలోని విప్లవం తెచ్చి మహిళలకు ఆర్థికంగా చేయూతనందించి టీడీపీ అని గుర్తు చేశారు. రైతుబజార్ల ద్వారా సరికొత్త విప్లవం తీసుకువచ్చిందని చంద్రబాబు అన్నారు. చంద్రబాబు విజన్, పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ కమిట్మెంట్‌తోనే ఎన్డీయే కూటమి ఏర్పడిందని, జరగనున్న ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం తథ్యమని చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే.. కేంద్ర సహకారం అవసరమని, అందుకే ఎన్డీయేతో పొత్తు అని వివరించారు. ఈ వైసీపీ దుష్ప్రచారం నమ్మవద్దని గుర్తు చేశారు. బాబాయిని హత్య చేసిన హంతకులకు అండగా నిలుస్తూ తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసిన జగన్ మహిళల సంక్షేమానికి ఏమి పాటు పడుతారని అన్నారు. నాడు కోడికత్తి డ్రామాతో నమ్మించిన జగన్.. నేడు గులకరాయి డ్రామాకు తెర తీశాడని, జగన్ మాయమాటలకు నమ్మి మోసపోవద్దన్నారు.

18న ఎన్నికల నోటిఫికేషన్

- ఉదయం 11 గంటల నుంచి నామినేషన్ల స్వీకరణ
- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన



కర్నూలు(కలెక్టరేట్), ఏప్రిల్ 15: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 18న నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన ఆయా రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేశారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 18న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల్లోపు పార్లమెంటు, అసెంబ్లీ స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. నామినేషన్లు వేయడానికి వచ్చే వారి వాహనాలను 200 మీటర్ల దగ్గరే నిలిపివేస్తామన్నారు. అభ్యర్థితో పాటు నలుగురు వ్యక్తులకు మాత్రమే నామినేషన్లు వేయడానికి అనుమతి ఉంటుందన్నారు. పబ్లిక్ హాలిడేల్లో, ఆదివారం రోజున నామినేషన్లు స్వీకరించడం జరగదని వెల్లడించారు. ఈ నెల 12న ఈవీఎంల రాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేసి, ఈవీఎంలను అన్ని నియోజకవర్గాలకు పంపించామన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వచ్చే నెల 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు ఈవీఎంలను కమిషనింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా బ్యాలెట్ యూనిట్ మీద బ్యాలెట్ పేపర్లు అతికించడం, వీవీ ప్యాట్‌లో సింబల్స్ అప్‌లోడ్, ఫైనల్ చెకింగ్ చేస్తామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 60 సంవత్సరాలు పైబడిన వారు, విభిన్న ప్రతిభావంతులు, గర్భిణులు క్యూల్లో నిలబడకుండా త్వరితగతిన వారి ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. మే 10వ తేదీలోపు ఓటర్లు స్లిప్పులను పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్వో మధుసూదన్‌రావు, ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా ప్రెసిడెంట్ మోహమద్ అక్బర్ హుశేన్, బీఎస్పీ పార్టీ జిల్లా ఇన్‌చార్జి జి.అరుణ్ కుమార్, బీజేపీ స్పోక్స్ పర్సన్ సాయిప్రదీప్, సీపీఐ జిల్లా కార్యదర్శి కేవీ నారాయణ, టీడీపీ లీగల్ సెల్ జనరల్ సెక్రటరీ ఎల్వీ ప్రసాద్, వైసీపీ జిల్లా కార్యదర్శి ఎస్.రాజేష్‌బాబు, ఎన్నికల విభాగాల సూపరింటెండెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా పని చేద్దాం

టీడీపీ జిల్లా నూతన అధ్యక్షుడు తిక్కారెడ్డి



మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు ప్యాలకుర్తి తిక్కారెడ్డి

కర్నూలు(అర్బన్), ఏప్రిల్ 15: జిల్లాలో తెలుగుదేశం పార్టీ విజయం కోసం కలసి కట్టుగా పని చేద్దామని టీడీపీ జిల్లా అధ్యక్షుడు ప్యాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నూతన ఆధ్యక్షుడిగా ప్యాలకుర్తి తిక్కారెడ్డి గత అధ్యక్షుడు బీటీ నాయుడి నుంచి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అప్పగించిన పని చేయడానికి సిద్ధంగా ఉంటానని అన్నారు. కింది స్థాయిలో అంకిత భావంతో పని చేసే కార్యకర్తలు, నాయకులను కాపాడుకుని వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని తెలిపారు. మంత్రాలయం నియోజవర్గం నుంచి తాను గెలిచే అవకాశం ఉన్నప్పటికి పార్టీ అధిష్ఠానం నిర్ణయం మేరకు అక్కడ వాల్మీకులు అధికంగా ఉండటంతో ఆ సామాజిక వర్గానికి అవకాశం కల్పించిందని అన్నారు. 24 సంవత్సరాలు జిల్లా ఆధ్యక్షుడిగా పని చేసిన సోమిశెట్టి, ప్రస్తుత ఆధ్యక్షుడు బీటీ నాయుడు, సీనియర్ నాయకులు కేఈ క్రిష్ణమూర్తి, కేఈ ప్రభాకర్, తుగ్గలి నాగేంద్ర సలహాలు స్వీకరిస్తానని తెలిపారు. అన్ని నియోజకవర్గాల్లో ఉన్న చిన్న చిన్న లోపాలను సరిచేసి, ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులందరినీ గెలిపించడానికి శాయశక్తులా పనిచేస్తానని అన్నారు. ఈ నెల రోజులు కలిసి కట్టుగా శ్రమించాల్సిన ఆవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు అభ్యర్థి టీజీ భరత్, ఆకెపోగు ప్రభాకర్, తుగ్గలి నాగేంద్ర, డీ. జేమ్స్, కేవీ సుబ్బారెడ్డి, కార్పొరేటర్ కైపా పద్మలతారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాయకులు, కార్యకర్తలకు బీటీ నాయుడు ధన్యవాదాలు

జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షుడిగా పని చేసిన తనకు సహకరించిన టీడీపీ శ్రేణులకు ఎమ్మెల్సీ బీటీ నాయుడు ధన్యవాదాలు తెలిపారు. సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షుడిగా మంత్రాలయం నియోజకవర్గం ఇన్‌చార్జి ప్యాలకుర్తి తిక్కారెడ్డి నియమించడం జరిగిందన్నారు. పార్టీ ఆధ్యక్షుడిగా ఇంత కాలం తనపై నమ్మకంతో ఆధ్యక్ష బాధ్యతలు పార్టీ ఆధినేత చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.



గార్గేయపురంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎస్పీ

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన

కర్నూలు, ఏప్రిల్ 15: ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ సోమవారం సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. తాలుకా పోలీస్‌స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన గార్గేయాపురం, పి.రుద్రవరం గ్రామాలను సందర్శించి అక్కడ భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను తనిఖీ చేశారు. పోలింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేపట్టాల్సిన భద్రత చర్యల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ శ్రీనివాసరెడ్డి, తాలుకా ఎస్ఐ ఏసీ పీరయ్య, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

నీటి సమస్య పరిష్కరిస్తాం

- రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు అవసరం
- టీడీపీ సీనియర్ నాయకుడు డి.విష్ణువర్ధన్‌రెడ్డి



ప్రజలకు అభివాదం తెలుపుతున్న విష్ణు తదితరులు

కోడుమూరు, ఏప్రిల్ 15: గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి నీటిని తెచ్చి కోడుమూరు ప్రజల తాగునీటి సమస్య పరిష్కరిస్తామని టీడీపీ సీనియర్ నాయకుడు డి.విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. టీడీపీ సూపర్ సిక్స్ ప్రచారంలో భాగంగా కోడుమూరు పట్టణంలో సోమవారం సాయంత్రం రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున టీడీపీ కార్యకర్తలు, నాయకులు కదిలి వచ్చారు. స్థానిక పాత బస్టాండ్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి చాలా అవసరం అన్నారు. రాష్ట్రానికి రాజధాని ఉంటే పరిశ్రమలు వస్తాయని, పరిశ్రమలు ఉంటే యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. 2014లో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియోజకవర్గ రైతులు, ప్రజల కోసం సేవ చేశానన్నారు. రైతులు, ప్రజలకు సాగు, తాగునీటి అందించాలనే లక్ష్యంతో హంద్రీనీవా నుంచి గాజులదిన్నె ప్రాజెక్టులోకి నీళ్ల మళ్లించేలా చర్యలు తీసుకున్నానని తెలిపారు. తద్వారా కోడుమూరు ప్రజల తాగునీటి అవసరాలకు, రైతులు పండించిన పంటలకు నీరు అందించానని చెప్పారు. అలాగే ఎల్లెల్సీ నుంచి సాగు నీటి వాటాను రప్పించి రైతులకు ఆదుకున్నామని గుర్తు చేశారు. కోడుమూరు నియోజకవర్గం అభివృద్ధి సాధించాలంటే టీడీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీ సంజీవ్‌కుమార్, టీడీపీ ఎంపీ అభ్యర్థి నాగరాజు, ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి నేషపోగు కిరణ్మయి అమడగుంట్ల క్రిష్ణారెడ్డి, కేఈ మల్లికార్జునగౌడ్, సుందర్‌రాజు, గజేంద్రగోపాల్‌నాయుడు, ఎల్లప్ప, బలరాం, గోపాల్‌నాయుడు, రాముడు తదితరులు పాల్గొన్నారు.



రోడ్‌షోకు భారీగా తరలి వచ్చిన జనాలు



మాటలు తప్ప.. చేతలేవీ...?

- ప్రకృతి వ్యవసాయంపై చేతులెత్తేసిన జగన్ సర్కార్
- 14 నెలలుగా ఆదర్శ రైతులు, సిబ్బందికి జీతాల్లేవ్
- స్వచ్ఛంద సంస్థలు, కేంద్రం నిధులతోనే సరి
- ఉమ్మడి జిల్లాలో ప్రకృతి వ్యవసాయం పరిస్థితి ఇది

కర్నూలు(అగ్రికల్చర్), ఏప్రిల్ 15:

మానవ మనుగడకు ప్రకృతి వ్యవసాయం తప్ప.. మరో దారి లేదని యావత్ ప్రపంచం గుర్తించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా రైతుల చేత ప్రకృతి వ్యవసాయాన్ని చేయించి అప్పుల బారి నుంచి వారిని గట్టెక్కించడమే కాకుండా.. ప్రజలకు నాణ్యమైన పంట ఉత్పత్తులను అందించాలని నిర్ణయించాయి. ఒక ఉద్యమంలా ఈ విధానాన్ని 2018-19 నుంచి అమలు చేస్తున్నాయి. అయితే.. వైఎస్ జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే ప్రకృతి వ్యవసాయానికి తూట్లు పొడిచేలా నిర్ణయాలు తీసుకోవడంతో ఒక అడుగు ముందుకు.. ఐదు అడుగులు వెనక్కు అన్న రీతిలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రకృతి వ్యవసాయం నడుస్తోంది. నాలుగున్నర సంవత్సరాలుగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో పని చేస్తున్న దాదాపు వెయ్యి మంది ఆదర్శ రైతులు, సిబ్బందికి 14 నెలలుగా గౌరవ వేతనం అందకపోవడమే ఇందుకు నిదర్శనం. గోరు చుట్టుపై రోకటి పోటులా జగన్ సర్కార్ తీసుకుంటున్న చర్యల్లో భాగంగా గ్రామైక్య సంఘాలకు ప్రకృతి వ్యవసాయ నిర్వహణను అప్పజెప్పడంతో ఆదర్శ రైతులు, అధికారుల ప్రమేయం తప్పిపోయింది. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఖరీఫ్, రబీ సీజన్లలో సుమారు 12 లక్షల ఎకరాల్లో రైతులు పంటలను సాగు చేస్తున్నారు. అయితే ప్రకృతి వ్యవసాయం విధానంలో 40 నుంచి 60 వేల ఎకరాల్లో మాత్రమే పంటలు సాగవుతున్నాయని అధికారుల లెక్కలు తెలుపుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ఉమ్మడి జిల్లాలో మొత్తం 22 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తారో అధికారులకే తెలియాలి.

జీతాలు ఇవ్వకుంటే ఎన్నికల్లో మా తడాకా చూపిస్తాం

ప్రస్తుతం ఆదర్శ రైతులు గ్రామాల్లో రైతుల వద్దకు ప్రతిరోజూ వెళ్లి ప్రకృతి వ్యవసాయం వల్ల ఏ విధంగా ప్రయోజనాలు అందుతాయో అవగాహన కల్పిస్తున్నారు. క్రమం తప్పకుండా వారు చేస్తున్న ఈ పనుల వల్ల గ్రామాల్లోని వేలాది మంది రైతులతో సన్నిహిత సంబంధాలు నెలకొన్నాయి. ప్రకృతి వ్యవసాయాన్ని వేగంగా ముందుకు వెళ్లకుండా చర్యలు తీసుకోవడంతోపాటు తమకు జీతాలు కూడా చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని వేయి మంది ఆదర్శ రైతులు, సిబ్బంది ఇదే పరిస్థితి కొనసాగితే.. రాబోయే ఎన్నికల్లో తమ సత్తా చూపిస్తామని, జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరిస్తున్నారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో నత్తనడకన ప్రకృతి వ్యవసాయం అమలు జరుగుతున్న తీరు..

సంవత్సరం	రైతులు	విస్తీర్ణం (ఎకరాలు)
2019-20	42,980	46,462
2020-21	64,985	79,140
2021-22	48,966	59,170
2022-23	55,000	25,000
2023-24	42,363	67,968

ఉమ్మడి కర్నూలు జిల్లాలో దాదాపు వెయ్యి మంది ఆదర్శ రైతులు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే గౌరవ వేతనంతో గ్రామాలకు వెళ్లి రైతులకు అవగాహన కల్పించి ప్రకృతి వ్యవసాయాన్ని అమలు చేయాలని ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని నచ్చజెప్పారు. ప్రస్తుతం 14 నెలలుగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో జీతాల్లేవు. కార్యాలయాల నిర్వహణకు మెయింటెనెన్స్ బిల్లులు కూడా ప్రభుత్వం చెల్లించడం లేదు. ఎప్పుడో ఒకసారి జీతాలు అందుతాయనే ఆశతో ఆదర్శ రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని అమలు చేసేందుకు గ్రామాలు తిరుగుతూ రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

పైసా విదల్చని జగన్ సర్కార్

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంలో రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని పరుగులు పెట్టించి రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గించి పెద్ద ఎత్తున నాణ్యమైన పంట దిగుబడులు సాధించేలా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ప్రజలకు నాణ్యమైన పంట ఉత్పత్తులు అందేలా ప్రకృతి వ్యవసాయాన్ని అమలు చేస్తామని, ఎటువంటి ఆటంకాలు లేకుండా నిధులను విడుదల చేయించి ఈ విధానాన్ని పరుగులు పెట్టిస్తామని హామీ ఇచ్చారు. రైతులు మొదట్లో ఇదంతా నిజమేనని ఊహించారు. అయితే.. క్రమక్రమంగా ప్రకృతి వ్యవసాయాన్ని జగన్ సర్కార్ గాలికి వదిలేయడంతో ఉమ్మడి కర్నూలు జిల్లా రైతులు దిక్కులు చూడాల్సిన పరిస్థితి దాపురించింది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న అరకొర నిధులు అంతర్జాతీయ సంస్థలు అందిస్తున్న నిధులతో ఎలాగోలాగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తాబేలు నడకలా నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలని ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు రాష్ట్ర, జిల్లా అధికారులు ఎంతగా సీఎం జగన్‌ను వేడుకుంటున్నా.. జగన్ మాత్రం ఏమాత్రం స్పందించకపోవడం దారుణం.

14 నెలలుగా జీతాల్లేవ్.. ఇతర మెయింటెనెన్స్ నిర్వహణకు పైసలివ్వని దారుణం

కర్నూలు జిల్లాలో రైతుల చేత ప్రకృతి వ్యవసాయాన్ని పరుగులు పెట్టించేందుకు గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు రాష్ట్ర ఖజానా నుంచి కూడా నిధులను సమకూర్చారు. అంతర్జాతీయ సంస్థల నుంచి కూడా పెద్దఎత్తున నిధులు విడుదలయ్యేలా స్వయంగా ఆ సంస్థల ప్రతినిధులను రాష్ట్రానికి రప్పించి ఏవిధంగా ప్రకృతి వ్యవసాయాన్ని ఇక్కడ అమలు చేస్తున్నారో చూపించేవారు. జగన్ ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో స్వచ్ఛంద సంస్థలు కూడా అరకొరగానే నిధులు విదిల్చాయి. కేంద్ర ప్రభుత్వం కూడా అరకొరగానే నిధులు ఇస్తుండటంపై ప్రకృతి వ్యవసాయం రాష్ట్రంలో ఏ జిల్లాలో కూడా పరుగులు పెడుతున్న దాఖలాలు కనిపించడం లేదు.



ఘన జీవామృతాన్ని తయారు చేస్తున్న రైతులు

గతంలో మాదిరి నిధులు రావడం లేదు

ఉమ్మడి కర్నూలు జిల్లాలో గతంలో ప్రకృతి వ్యవసాయం పరుగులు పెట్టిన విషయం వాస్తవమే. ప్రస్తుతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆశించిన స్థాయిలో అందడం లేదు. దాదాపు 14 నెలల నుంచి జీతాలు అందకపోవడంతో ఆదర్శ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

- ప్రకృతి వ్యవసాయం జిల్లా మేనేజర్ నరేంద్రనాథ్ రెడ్డి, నంద్యాల

399 మంది వలంటీర్ల రాజీనామా

కర్నూలు(న్యూసిటీ), ఏప్రిల్ 15: జిల్లా వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని 399 మంది వలంటీర్లు వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేసినట్లు జిల్లా పరిషత్ సీఈఓ జి. నాసరరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 12వ తేదీ వరకు 264 మంది రాజీనామా చేయగా 15న ఒక్కరోజే 135 మంది రాజీనామా చేసినట్లు సీఈఓ తెలిపారు. ఈ రాజీనామాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ఆమోదించినట్లు ఆయన పేర్కొన్నారు. కోసిగిలో 46 మంది, కల్లూరులో 38, మద్దికెరలో 03, తుగ్గలిలో 21, ఆదోనిలో16, కౌతాళంలో 11 మంది రాజీనామా చేశారు.

వాహనాల తనిఖీల్లో 3.150 కేజీల వెండి స్వాధీనం

రుద్రవరం, ఏప్రిల్ 15 : రుద్రవరం గ్రామ సమీపంలోని పెట్రోలు బంకు వద్ద సోమవారం వాహనాల తనిఖీల్లో రుద్రవరం ఎస్ఐ నిరంజన్‌రెడ్డి, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి రాణి వాహనాలు తనిఖీ చేశారు. చాగలమర్రి గ్రామానికి చెందిన వెండి వ్యాపారి షేక్ అబ్దుల్లా తన స్కూటీలో వెండిపట్టీలు తీసువెళు తుండగా తనిఖీల్లో గుర్తించామన్నారు. 3.150 కేజీల వెండి స్వాధీనం చేసుకుని ట్రెజరీలో అప్పగించినట్లు వారు తెలిపారు. ఈ వెండి పట్టీలకు ఎలాంటి రశీదులు లేకపోవడంతో సీజ్ చేసినట్లు వారు తెలిపారు.

మే 22 నుంచి ఇంటర్ అడ్మిషన్లు

కర్నూలు(ఎడ్యుకేషన్), ఏప్రిల్ 15: 2024-25 విద్యాసంవత్సరం ఇంటర్మీడియట్ అడ్మిషన్లు మే 22న ప్రారంభం కానున్నాయని ఆర్ఐవో ఎస్వీఎస్ గురువయ్యశెట్టి సోమవారం తెలిపారు. మే 15 నుంచి దరఖాస్తుల స్వీకరణ మొదలవుతుందన్నారు. 22 నుంచి మొదటి విడత అడ్మిషన్లు ప్రారంభమవుతాయన్నారు. జూన్ 10 నుంచి రెండో విడత అడ్మిషన్లు తీసుకుంటారని తెలిపారు. జూన్ 1 నుంచి ఇంటర్ తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు.

వారంలోపు పేర్లను నమోదు చేసుకోండి

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన

కర్నూలు(కలెక్టరేట్), ఏప్రిల్ 15: సాధారణ ఎన్నికలు-2024 నేపథ్యంలో పోలింగ్ రోజున పోలింగ్ స్టేషన్‌లలో హెల్పర్లుగా విధులు నిర్వహించాలనుకున్న ఎన్‌సీసీ (నేషనల్ క్యాడెట్ కార్ప్స్) మాజీ సైనిక్ ఉద్యోగులు, రిటైర్డు పోలీసులు వారి పేర్లను వారం రోజుల్లోపు నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.జి. సృజన తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఎన్‌సీసీ మాజీ సైనిక ఉద్యోగులు, రిటైర్డు పోలీసులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఎన్‌సీసీ వారికి రాజకీయ పార్టీలకు సంబంధం ఉండకూడదని అన్నారు. నమోదైన పేర్లను పోలీసు శాఖ పరిశీలిస్తుందని అన్నారు. కార్యక్రమంలో డీఆర్వో కే.మధుసూదన్‌రావు, ఎన్నికల సూపరిం టెండెంట్ మురళి, సైనిక వెల్ఫేర్ అధికారి, మాజీ సైనిక్ ఉద్యోగులు, రిటైర్డు పోలీసులు పాల్గొన్నారు.

సినీ ఫక్కీలో హత్య

- బీమా డబ్బు కోసం ఓ వ్యక్తిని బలి చేసిన వైనం
- ఎట్టకేలకు హత్య కేసును ఛేదించిన పోలీసులు
- తండ్రీ కొడుకులకు రిమాండ్



వివరాలు వెల్లడిస్తున్న అడిషనల్ ఎస్పీ

ఆత్మకూరు, ఏప్రిల్ 15: ధాన్యం కొనుగోలు చేసే ఓ వ్యాపారి రైతుల నుంచి దిగుబడులను కొనుగోలు చేసి వారికి డబ్బు చెల్లించకుండా ఎగ్గొట్టాలని నిర్ణయించుకున్నాడు. ఇందుకోసం పన్నాగం పడి ఏకంగా తానే మరణించినట్లు చిత్రీకరించేందుకు ప్రయత్నించాడు. అంతేకాదు.. తన చావుకు బీమా డబ్బు వచ్చేలా ముందుగానే డెత్ ఇన్సూరెన్స్ కూడా చేసుకున్నాడు. సినీఫక్కీలో తనకు బదులు మరో అమాయక వ్యక్తిని హత్య చేసి అటు రైతులను మోసం చేయడమే కాకుండా.. ఇటు ఇన్సూరెన్స్ సంస్థ నుంచి డబ్బు కాజేయాలనుకున్నాడు. చివరకు అతని ఎత్తుగడ బయటపడి పోలీసులు దొరికారు. సోమవారం ఆత్మకూరు రూరల్ సర్కిల్ పోలీసుస్టేషన్‌లో నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను మీడియాకు వెల్లడించారు.

మండల కేంద్రమైన పాములపాడుకు చెందిన ఫారూక్‌బాషా ఏకే ట్రేడర్ షాప్‌ను నిర్వహిస్తున్నాడు. అలాగే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేవాడు. ఈక్రమంలోనే రైతులకు సుమారు రూ.కోటి వరకు ధాన్యం కొనుగోలుకు సంబంధించి డబ్బు చెల్లించాల్సి ఉంది. ఎలాగైనా రైతులకు చెల్లించాల్సిన డబ్బు ఎగ్గొట్టాలని ఫారూక్‌బాష నిర్ణయించుకున్నాడు. ఇందుకుగాను తాను మరణించినట్లు సృష్టించి జనాన్ని మోసగించాలనుకున్నాడు. ఇందులో భాగంగానే మూడు నెలల క్రితమే తన మరణానికి సంబంధించి యాక్సిస్ బ్యాంకులో రూ.50 లక్షలు, ఎల్ఐసీ ద్వారా మరో రూ.50 లక్షలు చొప్పున మొత్తం రూ.కోటి డెత్ ఇన్సూరెన్స్ చేయించుకున్నాడు. అనుకున్న ప్రణాళిక ప్రకారం ఈ నెల 1వ తేదీన రాత్రి 10గంటల సమయంలో పాములపాడు మండలం చెలిమిల్ల గ్రామానికి చెందిన శెట్టి ప్రతాప్(35) అనే అమాయకుడిని షాప్‌కు పిలిపించుకున్నాడు. అప్పటికే తాగిన మైకంలో ఉన్న ప్రతాప్‌ను గోనెసంచులు కుట్టే ప్లాస్టిక్ తాడుతో మెడకు గట్టిగా బిగించాడు. అతను అపస్మారక స్థితికి చేరుకోవడంతో గొంతు నులిమి హత్య చేశాడు. తాన అనుకున్న ప్రణాళిక ప్రకారం ఏకే ట్రేడర్స్ షాప్‌లో తాను ముందే తెచ్చుకున్న పెట్రోల్‌ను చల్లి శెట్టి ప్రతాప్ మృతదేహం మీద కూడా పెట్రోల్ పోసి నిప్పటించాడు. మంటలు చెలరేగడంతో తానే ఈ ప్రమాదంలో మరణించినట్లు నమ్మించేలా అతడి సెల్‌ఫోన్, చెప్పులు, బైక్‌ను వదిలేసి పరారయ్యాడు. అయితే ఈ కుట్రలో భాగమైన ఫారూక్‌బాషా కుమారుడు అక్బర్‌బాషా పక్కా ప్లాన్ ప్రకారం అక్కడికి చేరుకుని షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందని, మంటల్లో కాలిపోయిన వ్యక్తి తన తండ్రేనని పాములపాడు పోలీసులను నమ్మించాడు. ఆ మేర కు ఫిర్యాదు చేశాడు. దీనిపై పాములపాడు పోలీసులు యాక్సిడెంటల్ డెత్‌గా కేసు నమోదు చేశా రు. ఆతర్వాత మృతదేహానికి శవపరీక్ష నిర్వహించి వారి బంధువులకు అప్పగించారు. దీంతో ముస్లిం సంప్రదాయపద్ధతిలో ముస్లిం శ్మశాన వాటికలో ఆయన మృతదేహానికి అంత్యక్రియలు జరిగాయి.

భర్త కనిపించలేదని ఫిర్యాదు

ప్రతిరోజూ పాములపాడుకు వెళ్లి వచ్చే తన భర్త శెట్టి ప్రతాప్ నాలుగు రోజులుగా కనిపించకపోవడంతో ఏప్రిల్ 5 తేదీన మృతుని భార్య స్వరూప పాములపాడు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే అప్పటికే ఫారూక్ బాషా మోసపూరితమైన కుట్ర గ్రామంలో ప్రచారమైంది. దీంతో ఏకే ట్రేడర్స్‌లో మరణించిన శెట్టి ప్రతాప్‌కు ఉన్న దుస్తులను ఆమె పరిశీలించి తన భర్తవిగా నిర్ధారించింది. దీనిపై ఆమె ఈ నెల 12వ తేదీన మళ్లీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి మిస్టరీని ఛేదించాలని అడిషనల్ ఎస్పీ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఒక బృందాన్ని పాములపాడుకు పంపించారు. ఇందులో భాగంగానే మూడు రోజుల క్రితం ఖననం చేసిన మృతదేహాన్ని వెలికితీసి మరోసారి శవపంచనామా చేశారు. మృతదేహానికి ఉన్న ఆనవాళ్లను గుర్తించి మృతుడు శెట్టి ప్రతాప్‌గా పోలీసులు గుర్తించారు. అదేవిధంగా పరారీలో ఉన్న ఫారూక్‌బాషా కోసం గాలింపు మొదలుపెట్టారు. అయితే ఎట్టకేలకు ఫారూక్‌బాషా, ఆయన కుమారుడు అక్బర్‌బాషాను పోలీసులు పట్టుకున్నారు. ఇద్దరి నిందితులను కోర్టులో హాజరుపర్చగా మెజిస్ట్రేట్ రిమాండ్‌కు ఆదేశించారు. కేసును ఛేదించిన ఆత్మకూరు రూరల్ సీఐ నాగభూషణ్, పాములపాడు ఎస్సై అశోక్, వారి సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా తుగ్గలి నాగేంద్ర



మద్దికెర/తుగ్గలి, ఏప్రిల్ 15: తుగ్గలి మండలం తుగ్గలి గ్రామానికి చెందిన రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్రకు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాధ్యతలను టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అప్పగించారు. తుగ్గలి నాగేంద్ర, మాజీ జడ్పీటీసీ వరలక్ష్మి గత కొన్ని రోజులుగా పార్టీకి దూరంగా ఉన్నప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తూ వచ్చారు. అయితే టీడీపీపై అలకబూనిన ఆ దంపతులు అధినేత చంద్రబాబు పత్తికొండ పర్యటన వచ్చినప్పుడు టీడీపీలో చేరారు. దీంతో తుగ్గలిలో టీడీపీకి భారీ మెజారిటీ తీసుకు రావాలనే ఉద్దేశంతో పార్టీలో చేరినప్పటి నుంచి తుగ్గలి నాగేంద్ర దంపతులు ప్రతి రోజు పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమపై ఎంతో నమ్మకంతో పదవిని అందించారని, ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా టీడీపీ విజయం కోసం తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు.

వైసీపీ అభ్యర్థుల కోడ్ ఉల్లంఘన

బీవై రామయ్య, విరూపాక్షిపై కేసు నమోదు

ఆస్పరి, ఏప్రిల్ 15: ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన అభియోగాలపై వైసీపీ ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య, ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి విరూపాక్షిపై ఆస్పరి పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. వైసీపీ నాయకులు ఇంటింటికి తిరిగేలా ఎన్నికల అధికారుల నుంచి అనుమతులు తీసుకున్నారు. అయితే కోడ్‌కు విరుద్ధంగా ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు, వైసీపీ నాయకులు ర్యాలీ, సభ నిర్వహించారు. బాణసంచా పేల్చుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. దీంతో ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ ఎజాజ్ అహ్మద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు కేసు నమోదు చేసినట్లు సీఐ హనుమంతప్ప తెలిపారు.

ఇక రెండు రోజులే

- 18న సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్
- ప్రారంభం కానున్న నామినేషన్ల ఘట్టం
- శుభ ముహుర్తం కోసం అభ్యర్థుల హడావిడి
- నామినేషన్ల ఏర్పాట్లలో అధికార యంత్రాంగం



కర్నూలు, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ప్రక్రియ మరో ఘట్టంలోకి చేరుకోబోతోంది. మార్చి 16న కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూలు ఇచ్చింది. అంతలోనే నెల గడిచిపోయింది. గురువారం 18వ తేదీన నామినేషన్ల పర్వం ఆరంభం కానుంది. 25వ తేది వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఎనిమిది రోజుల్లో ఈ తతంగం పూర్తి అవుతుంది. మార్చి 16న కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం రాష్ట్రంలో 4వ విడత ఎన్నికలు జరగనున్నాయి. షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచి పోలింగ్ జరిగే మే 13 వరకు 58 రోజుల వ్యవధిలో ఇప్పటికే 30 రోజులు గడిచిపోయాయి. టీడీపీ, వైసీపీ ప్రధాన పార్టీలు ఓ దఫా ప్రచారం కూడా పూర్తి చేశారు. టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు, వైసీపీ అధ్యక్షుడు, సీఎం జగన్ జిల్లాలో ఎన్నికల ప్రచార సభలు నిర్వహించారు. పల్లె, పట్నం వీధుల్లో ప్రచారం హోరెత్తిస్తున్నారు. ఇంటింటి ప్రచారానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. అదే క్రమంలో 18వ తేది గురువారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది.

శుభ ముహుర్తం కోసం:

నామినేషన్లు దాఖలు చేయడానికి తమ పేరు, జన్మ నక్షత్రం ఆధారంగా శుభ ముహూర్తం కోసం ప్రధాన పార్టీ అభ్యర్థులు జ్యోతిష్య పండితులను సంప్రదిస్తున్నారు. అందు లో 18, 19 తేదీల్లో తిథి, వార నక్షత్రం, యోగం బలంగా ఉన్నాయని, ఈ రెండు రోజులు శుభప్ర దమైనవని జ్యోతిష్య పండితుడు వెల్లాల మధుసూదన్‌శర్మ తెలిపారు.

ఏర్పాట్లలో అధికారులు నిమగ్నం:

కర్నూలు పార్లమెంట్ స్థానానికి రిటర్నింగ్ అధికారిగా కలెక్టరు డాక్టర్ జి. సృజన ఉన్నారు. ఎంపీ అభ్యర్థుల నుంచి కర్నూలు కలెక్టరేట్ ఛాంబర్‌లో నామినేషన్లు స్వీకరిస్తారు. కోడుమూరు నియోజకవర్గం ఆర్ఓ కర్నూలు ఆర్డీఓ ఎం. శేషిరెడ్డి కర్నూలులోని ఆర్డీఓ ఆఫీసులోనే నామినేషన్లు స్వీకరిస్తారు. కర్నూలు నియోజకవర్గ ఆర్ఓ నగరపాలక సంస్థ కమిషనర్ భార్గవతేజ తన ఆఫీసులో, పత్తికొండ నియోజకవర్గం ఆర్ఓ ఆర్డీఓ నాగలక్ష్మి ఆర్డీఓ కార్యాలయంలో, ఆదోని నియోజకవర్గం ఆర్ఓ సబ్ కలెక్టరు శివనారాయణశర్మ ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో, ఎమ్మిగనూరు ఆర్ఓ నేషనల్ హైవే స్పెషల్ డిప్యూటీ కలెక్టరు టి. చిరంజీవి ఎమ్మిగనూరు తహసీల్దారు కార్యాలయంలో, మంత్రాలయం ఆర్ఓ హంద్రీ నీవా స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఏ. మురళి మంత్రాలయం తహసీల్దారు కార్యాలయంలో, ఆలూరు నియోజకవర్గం ఆర్ఓ హంద్రీనీవా యూనిట్-4 స్పెషల్ డిప్యూటీ కలెక్టరు డి. రామునాయక్ ఆలూరు తహసీల్దారు కార్యాలయంలో, పాణ్యం నియోజకవర్గం ఆర్ఓ కర్నూలు జేసీ నారపురెడ్డి మౌర్య జేసీ ఛాంబర్‌లో నామినేషన్లు స్వీకరిస్తారు. ఆమేరకు ఏర్పాట్లు చేశారు. 21వ తది ఆదివారం సెలవు కావడంతో ఆ రోజు మినహా మిగిలిన రోజుల్లో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు స్వీకరిస్తారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

పాములపాడు, ఏప్రిల్ 15: మండల కేంద్రంలో మోటారు సైకిల్, టిప్పర్ ఢీకొన్న ఘటనలో మహేశ్ (24) అనే యువకుడు మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. చెలిమిళ్ల గ్రామానికి చెందిన మహేశ్ సోమవారం పాములపాడు వెళ్లాడు. తిరిగి చెలిమిళ్ల గ్రామానికి మోటారు సైకిల్‌పై వెళ్తుండగా గ్రామ శివార్ల లోని ఎస్సార్బీసీ కాలువ వంతెనపై నేషనల్ హైవే పనులకు మట్టిని తరలిస్తున్న టిప్పర్ ఢీకొంది. తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనంలో కర్నూలుకు తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. మృతుని తండ్రి శివన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.

బాలకృష్ణకు నీరాజనం

- మేళాలు, తప్పెట్లు, కేరింతలతో సందడి
- చిన్న అమ్మవారి శాల నుంచి కొండారెడ్డి బురుజు వరకు యాత్ర

కర్నూలు(అర్బన్), ఏప్రిల్ 15: నందమూరి బాలకృష్ణ చేపట్టిన స్వర్ణాంధ్ర సాకర యాత్రకు జనం నీరాజనం పలికారు. సోమవారం రాత్రి 8 గంటలకు నగరంలోని చిన్న అమ్మవారిశాల వద్ద కర్నూలు తెలుగు దేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ తరపున నగరంలో సాధికార యాత్ర చేశారు. చిన్న అమ్మవారి శాల నుంచి గడియారం ఆస్పత్రి, పెద్దమార్కెట్ మీదుగా పాతబస్టాండ్, కొండారెడ్డి బురుజు వద్దకు చేరుకున్నారు. యాత్రలో మహిళలు, మైనార్టీలు కిక్కిరిపోయారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి: బాలకృష్ణ

ఓర్వకల్లు: చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని హిందుపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. సోమవారం అనంతపురం, కర్నూలు జిల్లాలో ఎన్నికల ప్రచారాన్ని ముగించుకుని ఉదయం 11 గంటలకు ఓర్వకల్లు గ్రామ సమీపంలోని ఓ రెస్టారెంటులో విశ్రాంతి తీసుకున్నారు. రెస్టారెంటు వద్ద ఆయనకు నంద్యాల టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ మల్లికార్జున రెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. మే 13న జరిగే ఎన్నికలపై రాజశేఖర్‌తో ఆయన చర్చించారు. అనంతరం బాలకృష్ణ మధ్యాహ్నం 3 గంటలకు నందికొట్కూరు నియోజకవర్గంలో జరిగే సభలకు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో నాయకులు మహబూబ్ బాషా, కేవీ మధు, బజారు, జయకృష్ణ, నాగరాజు, వేణు పాల్గొన్నారు.



హాజరైన ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న బాలకృష్ణ



ఓర్వకల్లులో నందమూరి బాలకృష్ణకు స్వాగతం పలుకుతున్న మల్లెల రాజశేఖర్



కర్నూలులో మాట్లాడుతున్న బాలకృష్ణ



బాలకృష్ణను చూసేందుకు మిద్దెలపై ఎక్కిన మహిళలు



బాలకృష్ణను చూసేందుకు వచ్చిన జనాలు

అంధ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు: కలెక్టర్



డిజిటల్ లైబ్రరీని ప్రారంభిస్తున్న కలెక్టర్

కర్నూలు(కలెక్టరేట్), ఏప్రిల్ 15: కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేసిన అంధుల డిజిటల్ లైబ్రరీ అంధ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కలెక్టర్ జి.సృజన అన్నారు. సోమవారం బీ.క్యాంపు క్వార్టర్స్ విజ్ఞాన్ మందిర్ సమీపంలో ఉన్న జాతీయ అంధుల సమాఖ్య స్కిల్ డెవలప్మెంట్ సెంటరులో అంధుల డిజిటల్ లైబ్రరీని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా అందరికీ సౌకర్యాలను అందుబాటులోకి తీసుకుని రావడం ముఖ్యమన్నారు. దృష్టిలోపం ఉన్న వారికి చదువుకునే పుస్తకాల నుంచి పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందించాలనే ఉద్దేశంతో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో సీపీవో హిమ ప్రభాకర్ రాజు, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ రంగలక్ష్మీదేవి, సీపీవో కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ భారతి, జాతీయ అంధుల సమాఖ్య కర్నూలు శాఖ అధ్యక్షుడు పుష్పరాజ్, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, సభ్యులు రాఘ వయ్య, విశ్వనాథ్ రెడ్డి, కిబో పరికరం శిక్షకుడు తనూజ్ కుమార్ పాల్గొన్నారు

నామినేషన్ల సహాయ కేంద్రం ఏర్పాటు



నామినేషన్ సహాయ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్ఓ

కర్నూలు(న్యూసిటీ), ఏప్రిల్ 15: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నగర పాలక సంస్థ కార్యాలయంలోని పాతకౌన్సిల్ హాలులో నామినేషన్ల సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎ.భార్గవతేజ సహాయ కేంద్రాన్ని పరిశీలించారు. నామినేషన్ల ప్రక్రియ 18న ప్రారంభమై 25 మధ్యాహ్నం 3 గంటలకు పూర్తవుతుంది. ఈ సందర్భంగా భార్గవతేజ మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు సహాయ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట అడిషనల్ కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, రామక్రిష్ణ, సిబ్బంది ఉన్నారు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి

సి.బెళగల్, ఏప్రిల్ 15: తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని పార్టీ నాయకుడు శంకర్‌బాబురెడ్డి అన్నారు. మండలంలోని కొండాపురం గ్రామంలో సోమవారం శంకర్‌బాబురెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ, సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా శంకర్‌బాబురెడ్డి మాట్లాడుతూ ఒక్క చాన్స్ పేరుతో జగన్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టారని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గిరిజోన్, మహేష్, సురేష్, ప్రసాద్, లక్ష్మన్న, పౌలు, రవి పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి: ఏఐఎస్ఎఫ్

కర్నూలు(ఎడ్యుకేషన్), ఏప్రిల్ 15: వేసవి సెలవుల్లో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల్లో తరగతులు నిర్వహించే యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి.సోమన్న కోరారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రతతో ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ఎంపీసీ, బైపీసీ స్పెషల్ గ్రూప్ పేరుతో కార్పొరేట్ విద్యాసంస్థల్లో తరగతులు నిర్వహిస్తుం డటం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహించే విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈసమావేశంలో ఏఐఎస్ఎఫ్ నగర కోశాధికారి సి.అశోక్, గిరి, చిన్న, సూరి, శ్రీను, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి: పీఎల్‌టీయూ

కర్నూలు(ఎడ్యుకేషన్), ఏప్రిల్ 15: జిల్లాలోని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలో పనిచేసే ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని డీఈవో శామ్యూల్‌ను కలిసి ప్రైవేటు టీచర్స్ లెక్చరర్స్ యూనియన్ నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు చాంద్‌బాషా మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకుల ద్వారా అడ్మిషన్లు నిర్వహిస్తూ యజమాన్యాలు వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులను అడ్మిషన్ల కోసం ఎండలకు తిప్పుతున్నారన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో జీతాలు ఇవ్వకుండా ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. నాయకులు అఫ్జల్ సిద్దరామయ్య, కిరణ్, రవి, కొండయ్య, రాజు పాల్గొన్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్

సి.బెళగల్, ఏప్రిల్ 15: మండలంలోని పోలకల్లు, ముడుమాల గ్రామాలకు చెందిన వ్యక్తులు ఆదివారం రాత్రి తుంగభద్ర నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుకుని మూడు ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిమ్మారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ తిమ్మారెడ్డి మాట్లాడుతూ తుంగభద్రనది తీరా గ్రామాల నుంచి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేటి నుంచి గుండ్రేవులలో ఉరుసు

సి.బెళగల్, ఏప్రిల్, 15: మండలంలోని గుండ్రేవుల గ్రామంలో మంగళవారం నుంచి హజరత్ సయ్యద్ జలాలుద్దీన్ ఖాద్రీ బడేసా 385 ఉరుసు ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. సోమవారం గంధం సందర్భంగా దర్గా పీఠాధిపతి సయ్యద్ రసూల్ ఇంటి నుంచి గంధాన్ని మేళాతాళాలతో ఊరేగింపుగా దర్గాకు తీసుకెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ఉత్సవాలు మూడురోజులపాటు జరుగుతాయని పీఠాధిపతి సయ్యద్ రసూల్ తెలిపారు.

కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి: గౌరు చరిత

ఓర్వకల్లు, ఏప్రిల్ 15: ప్రతి కార్యకర్త సైనికునిలా పని చేయాలని పాణ్యం టీడీపీ అభ్యర్థి గౌరు చరిత పిలుపునిచ్చారు. సోమవారం టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్‌తో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని వెంకటాపురం, చెన్నంచెట్టిపల్లె, కొమరోలు, సోమయాజులపల్లె, గుమితం తాండ, కాల్వ గ్రామాల్లో ఇంటింటి ప్రచారంతోపాటు భారీ ర్యాలీ, సభలు నిర్వహించారు. ఈసందర్భంగా గౌరు చరిత, మల్లెల రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్ విధ్వంస పాలన కొనసాగిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఇంటికి సాగనంపాలన్నారు. జగన్ గులకరాయి డ్రామా ఆడుతూ ప్రజలను మభ్యపెట్టేందుకు ఇలాంటి పనులు చేస్తున్నారని, ఇప్పటికే కోడికత్తి, వివేకా హత్య గురించి సీబీఐ తేల్చి చెప్పిందన్నారు. కార్యక్రమంలో నాయకులు గోవిందరెడ్డి, మోహన్‌రెడ్డి, లక్ష్మణ్‌రావు, విశ్వేశ్వరరెడ్డి, చదువుల సుధాకర్‌రెడ్డి, మహబూబ్‌బాషా, చంద్రపెద్దస్వామి, రాము, దేవేంద్ర, హనుమంతరావు, వెంకటరమణ, తిప్పాయపల్లె సుధాకర్ రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, బ్రాహ్మణపల్లి నాగిరెడ్డి, భాస్కర్ రెడ్డి, వడ్డె వెంకటసుబ్బయ్య, నాగమల్లేష్, రామమద్దిలేటి, కురువ కృష్ణ, సంజీవ, లక్ష్మణ్ నాయక్, రజాక్, ఖాదర్, కేవీ మధు పాల్గొన్నారు.

● **టీడీపీలోకి 40 కుటుంబాలు:** మండలంలోని చెన్నంచెట్టిపల్లె గ్రామంలో వైసీపీకి చెందిన 40 కుటుంబాలు గౌరు చరిత, మల్లెల రాజశేఖర్ సమక్షంలో సోమవారం టీడీపీలో చేరారు. టీడీపీ నాయకులు నాగమల్లేష్, వడ్డె వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో చెన్నంచెట్టిపల్లెలో వైసీపీకి చెందిన నాయకులు వెంకటేశ్వర్లు, కటారు శివ, చిన్ని కృష్ణుడు, తిమ్మారెడ్డి, వీరభద్రుడు, అయోధ్య నాగన్న, నాగయ్య, మదనచంద్ర, నాగశేషులు, మాజీ సర్పంచ్ వీరాంజనేయులు, సీఎం వెంకటేశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి, కొమరోలు గ్రామంలో డీలర్ శేషిరెడ్డి, పరమేశ్వరరెడ్డి, గోవిందాచారి, బోయ కిరణ్, శేఖర్ రెడ్డి, నీలకంఠేశ్వరప్ప, వెంకటకృష్ణుడు, మద్దిలేటి, పుల్లయ్యలతోపాటు రెండు గ్రామాల్లో 40 కుటుంబాలు టీడీపీలో చేరారు.

టీడీపీలోకి భారీగా చేరికలు

కల్లూరు: పాణ్యం నియోజకవర్గంలో టీడీపీలోకి వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా చేరుతున్నారు. ఓర్వకల్లు మండలం పూడిచర్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచు రాజన్న అతని అనుచరులతో టీడీపీలో చేరారు. సోమవారం పూడిచర్లకు చెందిన 200 కుటుంబాలతో ఆయన పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత, నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. నంద్యాల జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మోహ న్‌రెడ్డి, పాలకొలను సుధాకర్‌రెడ్డి, పాణ్యం వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, నన్నూరు విశ్వేశ్వరరెడ్డి, పుసులూరు ప్రభాకర్‌రెడ్డి, ఖాజామియ్య పాల్గొన్నారు.





గౌరు దంపతుల సమక్షంలో టీడీపీలో చేరిన పూడిచెర్ల వైసీపీ నాయకులు, చెన్నంచెట్టి పల్లెలో..



కొమరోలు సభలో మాట్లాడుతున్న గౌరు చరిత

టీడీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: గౌరు వెంకటరెడ్డి

సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచే యాలని నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం టీడీపీ నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కె.పార్వతమ్మ ఆధ్వర్యంలో తన కార్యాలయంలో కల్లూరు అర్బన్ 35, 36,37, 41 వార్డుల అబ్జర్వర్ మన్నె గౌతమ్‌రెడ్డితో కలిసి గౌరు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి చంద్రబాబును సీఎంగా చేసుకోవడం చారిత్రక అవసరమన్నారు. కార్యక్రమంలో 37వ వార్డు ఇన్‌చార్జి క్రిష్ణవేణమ్మ, 41వ వార్డు ఇన్‌చార్జి నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు శివ, రాష్ట్ర బీసీ సెల్ సెక్రటరీ కాసాని మహేష్‌గౌడ్, పాణ్యం తెలుగు యువత అధ్యక్షుడు జువ్వాజి గంగాధర్‌గౌడ్, కుర్వ సాధికార కమిటీ కన్వీనర్ ధనుంజయ, క్లస్టర్ ఇన్‌చార్జి జనార్దన్ ఆచారి పాల్గొన్నారు.

● **వైసీపీకి రోజులు దగ్గర పడ్డాయి: మల్లికార్జున**

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని టీడీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున అన్నారు. సోమవారం కల్లూరు మండలం సల్కాపురంలో చేపట్టిన జయహోబీసీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీసీల సాధికారత టీడీపీతోనే సాధ్యమ న్నారు. కార్యక్రమంలో కర్నూలు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పెరుగు పురుషోత్తంరెడ్డి, టీడీపీ మండల అధ్య క్షుడు డి.రామాంజనేయులు, ఎన్వీ.రామకృష్ణ, ఉలిందకొండ టీడీపీ నాయకుడు ఈవీ.రమణ, రెడ్డిగారి తిరుమలేశ్వరరెడ్డి, మహానంది, క్యాతూరు మధు, పీజీ.వెంకటేష్, గంగాధర్‌గౌడ్, ధనుంజయ, కాసాని మహేష్‌గౌడ్, గంగాధర్‌గౌడ్, శేషన్న, బతుకన్న, సోమేశ్వరయ్య పాల్గొన్నారు.

అమ్మవారి హుండీ లెక్కింపు



హుండీ నగదు లెక్కిస్తున్న సిబ్బంది, భక్తులు

గూడూరు, ఏప్రిల్ 15: మండలంలోని కె.నాగలాపురం గ్రామంలోని సుంకులమ్మ అమ్మవారి ఆలయంలో ఈవో నరసయ్య ఆధ్వర్యంలో సోమవారం హుండీ లెక్కింపు చేపట్టారు. హుండీ ఆదాయం రూ.37లక్షల 69వేల 298 వచ్చినట్లు ఈవో తెలిపారు. కార్యక్రమంలో తనిఖీ అధికారి శ్రీనివాస రెడ్డి, ఆలయ చైర్మన్ ఉమామహేశ్వరి, సభ్యులు చెన్నయ్య, లక్ష్మన్న, ఆలయ సిబ్బంది కేశవ, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

జలకళ మోటారు ఇవ్వలేదు

కోడుమూరు (రూరల్), ఏప్రిల్ 15: మండలంలోని ఎర్రదొడ్డి గ్రామ పరిధిలో జలకళ కింద బోరు తవ్వించుకున్నా మోటారు ఇవ్వలేదని ఎస్సీ రైతు అయ్యన్న ఆరోపించారు. అయ్యన్న మాట్లాడుతూ తన తల్లి సుంకులమ్మ పేరున రెండేళ్ల క్రితం జలకళ కింద బోరు మంజూరు చేశారని తెలిపారు. బోరు తవ్వించగా పుష్కలంగా నీరు పడిందని తెలిపారు. దీంతో విద్యుత్ కనెక్షన్ కోసం డిపాజిట్ చెల్లించామన్నారు. విద్యుత్ కనెక్షన్ పూర్తయినా మోటారు ఇవ్వలేదని, ఇదే సమయంలో బోర్లు తవ్వించిన లబ్ధిదారులకు మోటార్లు అందించారని తెలిపారు. తమకు మాత్రం మోటారు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

హెచ్‌వోడీలతో అడిషనల్ డీఎంఈ సమీక్ష



మాట్లాడుతున్న డాక్టర్ రఘునందన్

కర్నూలు(హాస్పిటల్), ఏప్రిల్ 15: కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరీ హాల్‌లో ఆసుపత్రిలోని అన్ని విభాగాల హెచ్‌వోడీలు, బయోమెడికల్ సిబ్బందితో సోమవారం అడిషినల్ డీఎంఈ డా.జి.రఘునందన్, సూపరింటెండెంట్ వి.వెంకటరంగారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంఈ డా.జి.రఘునందన్ మాట్లాడుతూ ఆసుపత్రిలో బయో మెడికల్ ఎక్విప్మెంట్‌పై రివ్యూ చేశామన్నారు. ఆసుపత్రికి సంబంధించి మెడికల్ ఎక్విప్మెంట్ పరికరాలు 70 శాతం పని చేస్తున్నాయని తెలిపారు. అనంతరం అవుట్‌సైడ్ ఇన్వెస్టిగేషన్స్ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న పలు కేపీట్‌లను పరిశీలించామన్నారు. ఆసుపత్రిలోని డయాగ్నోస్టిక్ విభా గంలో అన్ని వైద్యపరికరాలు పని చేస్తున్నప్పుడు రోగులను బయట పంపించకుండా చర్యలు తీసుకోవాలని హెచ్‌వోడీలను ఆదేశించారు. ఈ సమీక్షలో ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, వైస్ ప్రిన్సిపాల్ హరిచరణ్, సీఎస్ ఆర్ఎంవో వెంకటేశ్వరరావు, డిప్యూటీ సీఎస్ఆర్ఎంవో హేమనళిని, ఆర్ఎంవో వెంకటరమణ, హెచ్‌వోడీలు శ్రీనివాసులు, రాధారాణి, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్లు శివబాల నగాంజన్, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

పర్ల వలంటీర్లు రాజీనామా

కల్లూరు, ఏప్రిల్ 15: కల్లూరు మండలం పర్ల గ్రామానికి చెందిన వలంటీర్లు రాజీనామా చేశారు. సోమవారం కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జీవీ రమణమూర్తికి వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా పత్రాలను సమర్పించారు.

● **నేడు కల్లూరు మండల సర్వసభ్య సమావేశం:** కల్లూరు మండల సర్వ సభ్య సమావేశం మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జీవీ రమణమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో జరిగే ఈసమావేశానికి మండల స్థాయి అధికారులు తమ ప్రగతి నివేదికలతో హాజరుకావాలని సూచించారు.

'ప్రజాపాలనకు రామరాజ్యమే ఆదర్శం'

కర్నూలు(కల్చరల్), ఏప్రిల్ 15: ప్రజలు సంతోషంగా జీవించే ఏకైక ప్రజాపాలన శ్రీరామరాజ్యమేనని, అది ఏ కాలంలోనైనా ఆదర్శవంత పాలనగా నిలిచిపోతుందని హైదరాబాదుకు చెందిన కథా ప్రవాచకుడు హరిబేల్ ఉదయ్‌కుమార్ శ్రీచక్ర చెప్పారు. రాంబొట్ల ఆలయంలో కొనసాగుతున్న 'శ్రీమద్రామాయణ ప్రవచన సప్తాహం' కార్యక్రమంలో భాగంగా ఆరో రోజు సోమవారం 'శ్రీరామాయణంలో - శ్రీరామ రాజ్యం' అనే అంశంపై ప్రవచన బోధ నిర్వహించారు. టీటీడీ, హిందూ ధర్మప్రచార పరిషత్ ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహకుడు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ఆలయ కమిటీ చైర్‌పర్సన్ నగరూరు దీప్తి, కార్పొరేటర్లు శ్రీనివాసులు, శేషయాదవ్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఎన్. శమంతకమణి తదితరులు పాల్గొన్నారు.

కేవీఆర్‌లో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్టు

కర్నూలు(స్పోర్ట్స్), ఏప్రిల్ 15: స్థానిక కేవీఆర్ డిగ్రీ కళాశాలలో కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్టు మాస్టర్ టి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా క్లస్టర్ యూనివర్సిటీ వీసీ డీవీఆర్ సాయి గోపాల్, రిజిస్టర్ డి.శ్రీని వాసులు హాజరై మాట్లాడారు. మహిళలకు కరాటే, ఉషూ లాంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల ఆత్మరక్షణకు కోసం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్టు లో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ వీవీఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ బి.దేవికా రాణిలు బెల్టులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అధ్యాపకులు ఎ.వెన్నెల, టి.సునిత, ఎ.జయలక్ష్మి, పి.మౌనిక పాల్గొన్నారు.

వైసీపీ జెండా దించేస్తున్నాం



ర్యాలీకి తరలివచ్చిన పులకుర్తి వాల్మీకి సంఘం నాయకులు

కోడుమూరు (రూరల్), ఏప్రిల్ 15: వైసీపీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేసినా ఎలాంటి గుర్తింపు లేకపోవడంతో జెండా దించేసి టీడీపీ జెండా కింద పనిచేయడానికి సిద్ధపడ్డామని పులకుర్తి వాల్మీకి సంఘం నాయకులు తెలిపారు. కోడుమూరులో సోమవారం సాయంత్రం టీడీపీ నేత విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి, పార్టీ ఎన్నికల పరిశీలకులు ఎంపీ సంజీవ్‌కుమార్ చేపట్టిన ర్యాలీకి పులకుర్తి గ్రామం నుంచి వాల్మీకుల సంఘం నాయకులు సుమారు 100 బైకులతో తరలివచ్చారు. ఈ సందర్భంగా కుంట రామనాయుడు, సంగాల నరసింహుడు, సంగాల రవి, రంగన్న, కడియాల క్రిష్ణ, లక్ష్మన్న, వెంకన్న మాట్లాడుతూ వైసీపీలో ఆ పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేశామని తెలిపారు. అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యే సుధాకర్, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి వద్దకు పలుమార్లు వెళ్లినా ప్రయోజనం లేకపోయిందని వాపోయారు. గ్రామానికి రోడ్డు సరిగా లేదన్నారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులమై స్వచ్ఛందంగా టీడీపీలో చేరబోతున్నామన్నారు. టీడీపీ నాయకులు సురేంద్ర, కొల్లాయి నాగేష్, బంగి లింగన్న, తిమ్మప్ప పాల్గొన్నారు.

టీడీపీ ర్యాలీకి తరలిన శ్రేణులు: కోడుమూరు పట్టణంలో టీడీపీ ర్యాలీకి గ్రామాల నుంచి ఆ పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. గోరంట్ల గ్రామం నుంచి కున్నూరు మధు, గిడ్డయ్య, మల్లయ్య, బాలరాజు అనుగొండ రామలింగం, వెంకటేష్ లద్దగిరి పట్టి క్రిష్ణ, పట్టి మధు, ప్యాలకుర్తి రాఘవేంద్ర, వెంకటేశ్వర్లు, సీతారాముడు, షేక్షావలి, ఆరీఫ్, పులకుర్తి త్రివేద్, కల్లపరి ఉరుకుందు, మల్లిఖార్జున కరుణాకర్, రామాంజనేయలు కొత్తూరు రఘుపతి, వర్కూరు మద్దూరు హనుమంతు, అశోక్, జీపు క్రిష్ణ, రాముడు, రామాంజనేయులు, చిన్నతోటయ్య, నాగరాజు తరలివెళ్లారు.

టీడీపీ విజయం ఖాయం

గూడూరు, ఏప్రిల్ 15: సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయమని నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ కురుకుంద రామాంజనేయులు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు గజేంద్ర గోపాల్‌నాయుడు అన్నారు. సోమవారం కోడుమూరు పట్టణంలో నిర్వహించిన టీడీపీ సభకు రామాంజనేయులు, గజేంద్ర గోపాల్ నాయుడు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్ళారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త ఇంటింటికి వెళ్లి బాబు షూరిటీ .. భవిష్యత్తుకు గ్యారెంటీ కింద సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ కౌన్సిలర్లు బుడ్డంగలి, కోడుమూరు, షాషావలి, రేమట వెంకటేష్, నాగప్ప యాదవ్, సుమన్ బాబు, కూరగాయల చాంద్ బాషా, గిడ్డయ్య, విష్ణు సేన అభిమానులు పాల్గొన్నారు.

నేడు తెలుగు నాటక రంగ దినోత్సవం

14 మంది కళాకారులకు 'కందుకూరి' పురస్కారాలు

కర్నూలు(కల్చరల్), ఏప్రిల్ 15: సంఘ సంస్కర్త, తెలుగు భాషా వైతాళికుడు కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి సందర్భంగా, మంగళవారం 'తెలుగు నాటక రంగ దినోత్సవం' వేడుకను టీజీవీ కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య ఒక ప్రకటనలో తెలిపారు. తొలి తెలుగు నాటకం రాసిన కందుకూరి పేరుతో 'కందుకూరి పురస్కారాలు 14 మంది సీనియర్ రంగస్థల కళాకారులకు ప్రదానం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం 6.30 గంటలకు 'శ్రీకృష్ణ రాయబారం'లోని పడక సీను ప్రదర్శన ఉంటుందని తెలిపారు.

రేపు రాంబొట్ల ఆలయంలో కల్యాణోత్సవం



కల్యాణోత్సవ ఆహ్వాన పత్రాలను ఆవిష్కరిస్తున్న నగరూరు దీప్తి, శ్రీనివాసులు తదితరులు

కర్నూలు(కల్చరల్), ఏప్రిల్ 15: పాత నగరంలోని రాంబొట్ల దేవాలయంలో ఈనెల 9 నుంచి జరుగుతున్న వసంత నవరాత్రోత్సవాల్లో భాగంగా ఈనెల 17న ఉదయం 9 గంటలకు సీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు దేవాలయం చైర్ పర్సన్ నగరూరు దీప్తి, స్థానిక కార్పొరేటర్ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం సాయంత్రం దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కల్యాణోత్సవ వేడుక ఆహ్వానపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులకు చలువ పందిళ్లు ఏర్పాటు చేసి, మంచినీటి పంపిణీ ఏర్పాటు చేశామని, అలాగే కల్యాణ వేడుక అనంతరం వచ్చిన భక్తులందరికీ అన్నప్రసాద వితరణ చేస్తామని తెలిపారు. 18న పట్టాభిషేకం, 19న రథోత్సవం ఉంటాయని నగరూరు దీప్తి, నగరూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆలయ అర్చకుడు మంగాల కృష్ణశర్మ, పర్ల పెద్దయ్య, మల్లేష్, మల్లు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబుకు అండగా ఆర్యవైశ్యులు: సోమిశెట్టి

కర్నూలు(అర్బన్), ఏప్రిల్ 15: రాష్ట్రంలోని ఆర్యవైశ్యులంతా చంద్రబాబుకు అండగా ఉన్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని ఆర్యవైశ్యులంతా జగన్‌ను ఇంటికి పంపడం ఖాయమన్నారు. చంద్రబాబు అమరావతిని రాజధాని చేశాడనే అక్కసుతో జగన్ రాష్ట్ర ప్రజలకు రాజధాని లే కుండా చేశారని ధ్వజమెత్తారు. రానున్న రోజుల్లో రాష్ట్ర వాణిజ్య సెల్ అధ్యక్షుడు డుండి రాకేష్‌తో కలిసి రాష్ట్రం అంతా ప్రచారం చేస్తామని తెలిపారు.

ఇళ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలి : హౌసింగ్ పీడీ

గోనెగండ్ల, ఏప్రిల్ 15: ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలని జిల్లా హౌసింగ్ పీడీ సిద్ధలింగమూర్తి కోరారు. సోమవారం స్థానిక ఎంపీడీవో భవనంలో హౌసింగ్ అధికారులు, ఇతర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.

పబ్లిక్ నోటీస్

తేది:16-04-2024

కర్నూల్ జిల్లాకి చెందిన అనేక సర్వే నంబర్లలో ఉన్న డ్రై అగ్రికల్చర్ భూములను మా క్లయింట్ ప్రొటెక్ట్ ఎలివెన్ రెన్యూవబుల్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్, బెంగళూరు వారు భూమి యజమానుల వద్ద నుండి కొనుగోలు చేయాలని భావిస్తున్నట్లు సాధారణ ప్రజలకు సమాచారం అందించారు. ఆ సమాచారం మేరకు కొందరు భూమి యజమానులు మా క్లయింట్ వారికి భూములు అమ్ముటకు సమ్మతించారు. భూమి మరియు దాని యజమానుల వివరాలు షెడ్యూల్ పోర్షన్‌లో క్రింద పేర్కొనబడ్డాయి. ఈ క్రింద పేర్కొన్న యజమానులు వారు వారి షెడ్యూల్ ఆస్తులపై సంపూర్ణ యజమాన హక్కులు కలిగి సదరు భూములపై స్వాధీన అనుభవంతో ఉన్నారు.

ఏదైనా వ్యక్తి / ఆ సంస్థ / బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థ ఏదైనా హక్కు, టైటిల్, క్లెయిమ్, ప్రయోజనం, ఎస్టేట్, వాటా, డిమాండ్ లేదా మరియేతర హక్కు కలిగి ఉంటే లేదా సేల్, బదిలీ ద్వారా షెడ్యూల్ ప్రాపర్టీలు లేదా దానిలోని ఏదైనా భాగానికి సంబంధించి ఏదైనా స్వభావం కలిగి ఉంటే లేదా క్లెయిమ్ చేస్తే, మార్పిడి, అసైన్‌మెంట్, ఛార్జ్, దానము, ఒడంబడిక, ట్రస్ట్, లైసెన్స్, అద్దె, వాటా, ఉప-అద్దె, వారసత్వం, దావా, అనుమతి, లీజు, ఉప-లీజు, తాత్కాలిక హక్కు, తనఖా, సదలింపు, రూపకల్పన, టెక్నిక్స్, హైపోథికేషన్, భారాలు, స్వాధీనం అభివృద్ధి హక్కులు, పార్ట్ పెర్ఫార్మెన్స్‌లో స్వాధీనం, భాగస్వామ్యం, కుటుంబ ఏర్పాటు / సెటిల్‌మెంట్, లిస్ పెండెన్స్, ఏదైనా న్యాయస్థానం యొక్క డిక్రీ ఆర్డర్ లేదా ఎలాగైనా, చట్టం యొక్క ఆపరేషన్ ద్వారా లేదా మరేదైనా, మద్దతు పత్రాలతో పాటుగా తమ అభ్యంతరాలను దాఖలు చేయవలసి ఉంటుంది. ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 7 (ఏడు) రోజులలోపు అభ్యంతరాలను ఈ క్రింద కనపరచిన చిరునామా నందు దాఖలు చేయడంలో విఫలమైతే, షెడ్యూల్‌లో లేదా దాని మీద లేదా దానికి సంబంధించి ఎలాంటి ప్రతికూల హక్కు, టైటిల్ ఆసక్తి, వాటా, దావా లేదా డిమాండ్ ఉండదని భావించబడుతుంది. ఆస్తి వివరములు.

భూమి మరియు దాని యజమానుల షెడ్యూల్ మరియు వివరాలు వరుసగా

క్ర. సం.	రైతు పేరు	సర్వే నెం.	మొత్తం విస్తీర్ణం	సేల్ ల్యాండ్	గ్రామం	మండలం
1	ఎర్రిస్వామి S/o. గురుస్వామి	537	5.99	1.04	పెద్దహోతూరు	ఆలూరు
2	పారా అశోక్ S/o. రామప్ప	21	7.00	1.04	పెద్దహోతూరు	ఆలూరు

బి. శివకృష్ణ, అడ్వకేట్, షాప్ నెం.3, 4వ ఫ్లోర్, స్కంద బిజినెస్ పార్క్, అబ్దుల్లా ఖాన్ ఎస్టేట్, కర్నూలు. సెల్ : 8008086291

పబ్లిక్ నోటీస్

తేది:16-04-2024

కర్నూల్ జిల్లాకి చెందిన అనేక సర్వే నంబర్లలో ఉన్న డ్రై అగ్రికల్చర్ భూములను మా క్లయింట్ ప్రొటెక్ట్ సిక్స్‌టీన్ రెన్యూవబుల్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్, బెంగళూరు వారు భూమి యజమానుల వద్ద నుండి కొనుగోలు చేయాలని భావిస్తున్నట్లు సాధారణ ప్రజలకు సమాచారం అందించారు. ఆ సమాచారం మేరకు కొందరు భూమి యజమానులు మా క్లయింట్ వారికి భూములు అమ్ముటకు సమ్మతించారు. భూమి మరియు దాని యజమానుల వివరాలు షెడ్యూల్ పోర్షన్‌లో క్రింద పేర్కొనబడ్డాయి. ఈ క్రింద పేర్కొన్న యజమానులు వారు వారి షెడ్యూల్ ఆస్తులపై సంపూర్ణ యజమాన హక్కులు కలిగి సదరు భూములపై స్వాధీన అనుభవంతో ఉన్నారు.

ఏదైనా వ్యక్తి / ఆ సంస్థ / బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థ ఏదైనా హక్కు, టైటిల్, క్లెయిమ్, ప్రయోజనం, ఎస్టేట్, వాటా, డిమాండ్ లేదా మరియేతర హక్కు కలిగి ఉంటే లేదా సేల్, బదిలీ ద్వారా షెడ్యూల్ ప్రాపర్టీలు లేదా దానిలోని ఏదైనా భాగానికి సంబంధించి ఏదైనా స్వభావం కలిగి ఉంటే లేదా క్లెయిమ్ చేస్తే, మార్పిడి, అసైన్‌మెంట్, ఛార్జ్, దానము, ఒడంబడిక, ట్రస్ట్, లైసెన్స్, అద్దె, వాటా, ఉప-అద్దె, వారసత్వం, దావా, అనుమతి, లీజు, ఉప-లీజు, తాత్కాలిక హక్కు, తనఖా, సదలింపు, రూపకల్పన, టెక్నిక్స్, హైపోథికేషన్, భారాలు, స్వాధీనం అభివృద్ధి హక్కులు, పార్ట్ పెర్ఫార్మెన్స్‌లో స్వాధీనం, భాగస్వామ్యం, కుటుంబ ఏర్పాటు / సెటిల్‌మెంట్, లిస్ పెండెన్స్, ఏదైనా న్యాయస్థానం యొక్క డిక్రీ ఆర్డర్ లేదా ఎలాగైనా, చట్టం యొక్క ఆపరేషన్ ద్వారా లేదా మరేదైనా, మద్దతు పత్రాలతో పాటుగా తమ అభ్యంతరాలను దాఖలు చేయవలసి ఉంటుంది. ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 7 (ఏడు) రోజులలోపు అభ్యంతరాలను ఈ క్రింద కనపరచిన చిరునామా నందు దాఖలు చేయడంలో విఫలమైతే, షెడ్యూల్‌లో లేదా దాని మీద లేదా దానికి సంబంధించి ఎలాంటి ప్రతికూల హక్కు, టైటిల్ ఆసక్తి, వాటా, దావా లేదా డిమాండ్ ఉండదని భావించబడుతుంది. ఆస్తి వివరములు.

భూమి మరియు దాని యజమానుల షెడ్యూల్ మరియు వివరాలు వరుసగా

క్ర. సం.	రైతు పేరు	సర్వే నెం.	మొత్తం విస్తీర్ణం	సేల్ ల్యాండ్	గ్రామం	మండలం
1	N.O. గిరిరాజ S/o వీరభద్రప్ప సల్ల నరసింహులు S/o గోవిందప్ప	192	9	1.04	నేమకల్లు	చిప్పగిరి
	సల్ల నరసింహులు S/o గోవిందప్ప		3			
2	బి.లక్ష్మీదేవి W/o. బి. నారాయణరెడ్డి (లేట్)	550	4.87	1.04	మద్దికెర వెస్ట్	మద్దికెర
	కె. మురళీ S/o. కె. క్రిష్టప్ప	550/1	0.68			
3	కె.గురుపాదమ్మ W/o. గుండురావు	530	4	1.04	ఆస్పరి	ఆస్పరి
	కె. వీరేంద్ర S/o. గుండురావు	529	8.15			

బి. శివకృష్ణ, అడ్వకేట్, షాప్ నెం.3, 4వ ఫ్లోర్, స్కంద బిజినెస్ పార్క్, అబ్దుల్లా ఖాన్ ఎస్టేట్, కర్నూలు. సెల్ : 8008086291

పబ్లిక్ నోటీస్

కర్నూల్ జిల్లాకి చెందిన అనేక సర్వే నంబర్లలో ఉన్న డ్రై అగ్రికల్చర్ భూములను మా క్లయింట్ అయాన్ రెన్యూవబుల్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, బెంగళూరు వారు భూమి యజమానుల వద్ద నుండి కొనుగోలు చేయాలని భావిస్తున్నట్లు సాధారణ ప్రజలకు సమాచారం అందించారు. ఆ సమాచారం మేరకు కొందరు భూమి యజమానులు మా క్లయింట్ వారికి భూములు అమ్ముటకు సమ్మతించారు. భూమి మరియు దాని యజమానుల వివరాలు షెడ్యూల్ పోర్షన్‌లో క్రింద పేర్కొనబడ్డాయి. ఈ క్రింద పేర్కొన్న యజమానులు వారు వారి షెడ్యూల్ ఆస్తులపై సంపూర్ణ యజమాన హక్కులు కలిగి సదరు భూములపై స్వాధీన అనుభవంతో ఉన్నారు.

ఏదైనా వ్యక్తి / ఆ సంస్థ / బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థ ఏదైనా హక్కు, టైటిల్, క్లెయిమ్, ప్రయోజనం, ఎస్టేట్, వాటా, డిమాండ్ లేదా మరియేతర హక్కు కలిగి ఉంటే లేదా సేల్, బదిలీ ద్వారా షెడ్యూల్ ప్రాపర్టీలు లేదా దానిలోని ఏదైనా భాగానికి సంబంధించి ఏదైనా స్వభావం కలిగి ఉంటే లేదా క్లెయిమ్ చేస్తే, మార్పిడి, అసైన్‌మెంట్, ఛార్జ్, దానము, ఒడంబడిక, ట్రస్ట్, లైసెన్స్, అద్దె, వాటా, ఉప-అద్దె, వారసత్వం, దావా, అనుమతి, లీజు, ఉప-లీజు, తాత్కాలిక హక్కు, తనఖా, సదలింపు, రూపకల్పన, టెక్నిక్స్, హైపోథికేషన్, భారాలు, స్వాధీనం అభివృద్ధి హక్కులు, పార్ట్ పెర్ఫార్మెన్స్‌లో స్వాధీనం, భాగస్వామ్యం, కుటుంబ ఏర్పాటు / సెటిల్‌మెంట్, లిస్ పెండెన్స్, ఏదైనా న్యాయస్థానం యొక్క డిక్రీ ఆర్డర్ లేదా ఎలాగైనా, చట్టం యొక్క ఆపరేషన్ ద్వారా లేదా మరేదైనా, మద్దతు పత్రాలతో పాటుగా తమ అభ్యంతరాలను దాఖలు చేయవలసి ఉంటుంది. ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 7 (ఏడు) రోజులలోపు అభ్యంతరాలను ఈ క్రింద కనపరచిన చిరునామా నందు దాఖలు చేయడంలో విఫలమైతే, షెడ్యూల్‌లో లేదా దాని మీద లేదా దానికి సంబంధించి ఎలాంటి ప్రతికూల హక్కు, టైటిల్ ఆసక్తి, వాటా, దావా లేదా డిమాండ్ ఉండదని భావించబడుతుంది. ఆస్తి వివరములు.

భూమి మరియు దాని యజమానుల షెడ్యూల్ మరియు వివరాలు వరుసగా

క్ర. సం.	రైతు పేరు	సర్వే నెం.	మొత్తం విస్తీర్ణం	సేల్ ల్యాండ్	గ్రామం	మండలం
1	మధుసూదన్‌రెడ్డి S/o.	376	6	1.04	నగరదొన	చిప్పగిరి
2	చల్లా గంగమ్మ W/o. సి. నరసింహులు	424	5.84	1.04	నేమకల్లు	చిప్పగిరి
3	యం. సంపత్‌కుమార్ S/o. యం. విశ్వనాథ్ (లేట్) మధుసూదన్‌గుప్తా S/o. యం. విశ్వనాథ్ (లేట్) నగేష్‌కుమార్ S/o. యం. విశ్వనాథ్ (లేట్)	595	7	1.04	నేమకల్లు	చిప్పగిరి
4	బోయ గోవిందప్ప S/o. బి. సంజప్ప	367/B	5.61	1.04	నేమకల్లు	చిప్పగిరి
5	వండవాగిలి నీలకంఠేశ్వరప్ప S/o. వి. తిప్పేరుద్రప్ప	126/A	10.8	1.04	కుందనగుర్తి	చిప్పగిరి

బి. శివకృష్ణ, అడ్వకేట్, షాప్ నెం.3, 4వ ఫ్లోర్, స్కంద బిజినెస్ పార్క్, అబ్దుల్లా ఖాన్ ఎస్టేట్, కర్నూలు. సెల్ : 8008086291

పబ్లిక్ నోటీస్

తేది:16-04-2024

కర్నూల్ జిల్లాకి చెందిన అనేక సర్వే నంబర్లలో ఉన్న డ్రై అగ్రికల్చర్ భూములను మా క్లయింట్ సెవెన్ రెన్యూవబుల్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, బెంగళూరు వారు భూమి యజమానుల వద్ద నుండి కొనుగోలు చేయాలని భావిస్తున్నట్లు సాధారణ ప్రజలకు సమాచారం అందించారు. ఆ సమాచారం మేరకు కొందరు భూమి యజమానులు మా క్లయింట్ వారికి భూములు అమ్ముటకు సమ్మతించారు. భూమి మరియు దాని యజమానుల వివరాలు షెడ్యూల్ పోర్షన్‌లో క్రింద పేర్కొనబడ్డాయి. ఈ క్రింద పేర్కొన్న యజమానులు వారు వారి షెడ్యూల్ ఆస్తులపై సంపూర్ణ యజమాన హక్కులు కలిగి సదరు భూములపై స్వాధీన అనుభవంతో ఉన్నారు.

ఏదైనా వ్యక్తి / ఆ సంస్థ / బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థ ఏదైనా హక్కు, టైటిల్, క్లెయిమ్, ప్రయోజనం, ఎస్టేట్, వాటా, డిమాండ్ లేదా మరియేతర హక్కు కలిగి ఉంటే లేదా సేల్, బదిలీ ద్వారా షెడ్యూల్ ప్రాపర్టీలు లేదా దానిలోని ఏదైనా భాగానికి సంబంధించి ఏదైనా స్వభావం కలిగి ఉంటే లేదా క్లెయిమ్ చేస్తే, మార్పిడి, అసైన్‌మెంట్, ఛార్జ్, దానము, ఒడంబడిక, ట్రస్ట్, లైసెన్స్, అద్దె, వాటా, ఉప-అద్దె, వారసత్వం, దావా, అనుమతి, లీజు, ఉప-లీజు, తాత్కాలిక హక్కు, తనఖా, సదలింపు, రూపకల్పన, టెక్నిక్స్, హైపోథికేషన్, భారాలు, స్వాధీనం అభివృద్ధి హక్కులు, పార్ట్ పెర్ఫార్మెన్స్‌లో స్వాధీనం, భాగస్వామ్యం, కుటుంబ ఏర్పాటు / సెటిల్‌మెంట్, లిస్ పెండెన్స్, ఏదైనా న్యాయస్థానం యొక్క డిక్రీ ఆర్డర్ లేదా ఎలాగైనా, చట్టం యొక్క ఆపరేషన్ ద్వారా లేదా మరేదైనా, మద్దతు పత్రాలతో పాటుగా తమ అభ్యంతరాలను దాఖలు చేయవలసి ఉంటుంది. ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 7 (ఏడు) రోజులలోపు అభ్యంతరాలను ఈ క్రింద కనపరచిన చిరునామా నందు దాఖలు చేయడంలో విఫలమైతే, షెడ్యూల్‌లో లేదా దాని మీద లేదా దానికి సంబంధించి ఎలాంటి ప్రతికూల హక్కు, టైటిల్ ఆసక్తి, వాటా, దావా లేదా డిమాండ్ ఉండదని భావించబడుతుంది. ఆస్తి వివరములు.

భూమి మరియు దాని యజమానుల షెడ్యూల్ మరియు వివరాలు వరుసగా

క్ర. సం.	రైతు పేరు	సర్వే నెం.	మొత్తం విస్తీర్ణం	సేల్ ల్యాండ్	గ్రామం	మండలం
1	దుద్దేకుంట రమాదేవి W/o డి. రంగన్న	198	3.30	0.44	అంగస్కల్	ఆలూరు
	దుద్దేకుంట రంగన్న S/o డి. రామన్న		3.47	0.6		
2	మంగమ్మ W/o ఉచ్చీరప్ప	606-B	7.00	1.04	పెద్దహోతూరు	ఆలూరు
3	పూజారి వీరేష్ S/O పూజారి హనుమంతు	607-J	3.00	1.04	పెద్దహోతూరు	ఆలూరు
4	కుందనగుర్తి సాయి శేఖర్ S/O కె. నారాయణస్వామి	133	5.12	1.04	పెద్దహోతూరు	ఆలూరు
5	ముసనపల్లి సుంకమ్మ W/O బసప్ప	261-B	6.31	1.04	అంగస్కల్	ఆలూరు
6	బలాదూర్ షర్ఫున్‌వలి S/O అల్లాబకాష్	411-2	3.61	0.64	పెద్దహోతూరు	ఆలూరు
	బడేసాబ్ గారి ఖాశీంసాబ్ S/O అల్లాబకాష్	411-2	3.61	0.40	పెద్దహోతూరు	ఆలూరు

బి. శివకృష్ణ, అడ్వకేట్, షాప్ నెం.3, 4వ ఫ్లోర్, స్కంద బిజినెస్ పార్క్, అబ్దుల్లా ఖాన్ ఎస్టేట్, కర్నూలు. సెల్ : 8008086291

విభేదాలు మరచి ఐక్యంగా కష్టపడుదాం

- టీడీపీ జిల్లా అధ్యక్షుడు ప్యాలకుర్తి తిక్కారెడ్డి
- తిక్కారెడ్డిని కలిసిన టీడీపీ అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి
- ఇద్దరి మధ్య తొలగిన విభేదాలు
- మంత్రాలయంలో టీడీపీ జెండా ఎగడం ఖాయం : రాఘవేంద్రరెడ్డి




తిక్కారెడ్డికి మిఠాయిలు తినిపిస్తున్న రాఘవేంద్రరెడ్డి, టీడీపీలో చేరిన ఎంపీటీసీ లక్ష్మీ ఉరుకుంద గ్రామస్థులు

మంత్రాలయం, ఏప్రిల్ 15: నియోజకవర్గంలో విభేదాలు, వర్గాలు పక్కన పెట్టి కలిసికట్టుగా టీడీపీ విజయానికి ఐక్యంగా కృషి చేద్దామని టీడీపీ జిల్లా అధ్యక్షుడు ప్యాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. సోమవారం టీడీపీ అధిష్ఠానం టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా తిక్కారెడ్డి పేరు ఖరారు చేయడంతో మంత్రాలయం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి, తన సోదరుడు రామక్రిష్ణారెడ్డి, తనయుడు రాకేష్ రెడ్డి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం మంత్రాలయం టీడీపీ కార్యాలయంలో నాలుగు మండలాల నాయకులతో సమావేశం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాలుస్తూ ఘన స్వాగతం పలికి శాలువ, పూలమాలలతో సత్కరించారు. టీడీపీ ఎమ్మెల్యే రాఘవేంద్రరెడ్డి తిక్కారెడ్డికి మిఠాయిలు తినిపించి సత్కరించారు. ఈ సందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడుతూ తనకు మంత్రాలయం టికెట్ వస్తుందని ఆశించానని, కానీ బీసీ సామాజికవర్గానికి కేటాయించడంతో కొంత కార్యకర్తల్లో అసంతృప్తి వచ్చిందని అన్నారు. టీడీపీ అధిష్ఠానం మరింత బాధ్యత పెంచి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని తనను ఆదేశించిందని తెలిపారు. జిల్లాలో ఎంపీ సీట్లతో సహా టీడీపీ అభ్యర్థులందరినీ గెలిపించుకొని చంద్ర బాబుకు కానుక ఇస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇద్దరి మధ్య ఉన్న విభేదాలు తొలగిపోవడంతో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల్లో కొత్త జోష్ కనిపించింది. టీడీపీ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ తిక్కారెడ్డి రాకతో మంత్రాలయం గడ్డపై టీడీపీ జెండా ఎగురేయడం ఖాయమని స్పష్టం చేశారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ వెంకటేశ్, బీసీ సెల్ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, చెన్నబసప్ప, కోట్రేష్ గౌడు, అడివప్పగౌడు, విజయరామిరెడ్డి, వక్రాణి వెంకటేశ్, అయ్యన్న, యేబు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో వైసీపీ ఖాళీ

కోసిగి/కౌతాళం, ఏప్రిల్ 15: నియోజకవర్గంలో వైసీపీ నుంచి వలసలు రోజురోజుకు జోరందుకున్నాయని, ఇప్పటి వరకు నాలుగు మండలాల నుంచి దాదాపు వేయి కుటుంబాలు టీడీపీలో చేరాయని టీడీపీ మంత్రాలయం అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి తెలిపారు. కౌతాళం టీడీపీ మండల కన్వీనర్ ఉలిగయ్య ఆధ్వర్యంలో కోసిగి మండల పరిధిలోని పల్లెపాడు, కౌతాళం మండలం మరళి గ్రామ సర్పంచు మల్లయ్య, ఉరుకుంద గ్రామ ఎంపీటీసీ లక్ష్మీతోపాటు పలు కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వీరికి రాఘవేంద్రరెడ్డి పార్టీ కండువాలు వేసి టీడీపీలోకి ఆహ్వానించారు.

బాలకృష్ణ సభను జయప్రదం చేయండి

కోసిగి, ఏప్రిల్ 15: కోసిగి మండల కేంద్రంలో మంగళవారం హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హాజరయ్యే సభను జయప్రదం చేయాలని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్రరెడ్డి, సీనియర్ నాయకులు ఉలిగయ్య, ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి తెలిపారు. సోమవారం పల్లెపాడులో విలేకరుల సమావేశం నిర్వహించారు. రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి స్వర్ణాంధ్ర సహకార యాత్రలో భాగంగా మంగళవారం సాయంత్రం 6 గంటలకు కోసిగిలోని ఎస్‌బీఐ బ్యాంకు రోడ్డులో బాలకృష్ణ రోడ్‌షో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఆలూరులో ఊపందుకున్న వలసలు

- నియోజకవర్గంలో టీడీపీకి పెరుగుతున్న ఆదరణ
- హొళగుందలో 150 వైసీపీ కుటుంబాలు చేరిక
- కామినహల్‌లో మరో 80 కుటుంబాలు..
- ప్రజల అండతో విజయ ఢంకా మోగిస్తాం: వీరభద్రగౌడ్



కండువాలు వేసి టీడీపీలోకి ఆహ్వానిస్తున్న వీరభద్రగౌడ్



హొళగుందలో ఊరేగింపుగా వస్తున్న వీరభద్ర గౌడ్

హొళగుంద/హాలహర్వి/ఆలూరు, ఏప్రిల్ 15: ఆలూరు నియోజకవర్గంలో మునుపెన్నడూ లేనివిధంగా తెలుగుదేశం పార్టీకి ఆదరణ పెరుగుతోంది. ఇటీవల వరుసగా వివిధ గ్రామాలకు చెందిన ముఖ్యమైన వైసీపీ నాయకులు కుటుంబాలతో సహా టీడీపీ తీర్థం పుచ్చుకుంటున్న సంగతి తెలిసిందే. తాజాగా హొళగుందకు చెందిన వైసీపీ కో-ఆప్షన్ మెంబర్ దూదేకుల సాయిబేష్‌తోపాటు 150 కుటుంబాలు, అలాగే హాలహర్వి మండలం కామినహల్ గ్రామానికి చెందిన గన్నే రమేష్, కృష్ణమనాయుడు, శ్రీనివాసులు సమక్షంలో వైసీపీకి చెందిన 80 కుటుంబాలు టీడీపీలో చేరారు. టీడీపీ ఆలూరు అభ్యర్థి వీరభద్రగౌడ్ వీరికి వేర్వేరు సమయాల్లో పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల తోడ్పాటు, బీజేపీ, జనసేన పార్టీల అండతో విజయ ఢంకా మోగిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు హొళగుంద, ఆలూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ తిప్పయ్య, టీడీపీ సీనియర్ నాయకుడు గోవింద గౌడ్, ఆలూరు తాలూకా టీడీపీ అబ్జర్వర్ నాగరాజ్, బీజే పంపాపతి, మైనార్టీ నాయకుడు ఎండీ ఆదాం, ముద్దటమాగి తిమ్మారెడ్డి, దూదేకుల సంఘం నాయకుడు సాలె సాబ్, హాలహర్వి మండల కన్వీనర్ సుధాకర్, చిన్ని కృష్ణమనాయుడు, ప్రహ్లాద రెడ్డి, శ్రీధర్, గురుపాదయ్య స్వామి పాల్గొన్నారు.

నేతన్న నేస్తాన్ని కొనసాగిస్తాం

- చేనేతలకు వైసీపీ చేసిందేమీ లేదు : టీడీపీ అభ్యర్థి బీవీ
- మాయమాటలకు మోసపోవద్దు : ఎంపీ సంజీవ్ కుమార్



చేనేతల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న బీవీ, చిత్రంలో ఎంపీ సంజీవకుమార్



బీవీకి వినతి పత్రం ఇస్తున్న బసవేశ్వర వీరశైవ సంక్షేమ సంఘం నాయకులు

ఎమ్మిగనూరు, ఏప్రిల్15: టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా నేతన్న నేస్తాన్ని కొనసాగిస్తామని.. ఇది చంద్రబాబు చెప్పిన మాటగా చెబుతున్నానని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ అభ్యర్థి బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని తేరుబజారులో చేనేత ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీవీ మాట్లాడుతూ ఈ ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలోని చేనేతలకు వైసీపీ ప్రభుత్వం చేసిందేమీలేదన్నారు. నేతన్న నేస్తం పేరుతో అరకొరగా ఇచ్చి అనేకమంది అర్హులైన వారికి అన్యాయం చేశారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత నేతన్న నేస్తాన్ని కొనసాగించడమేగాక అద్భుతంగా అందజేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఎంపీ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ వైసీపీ నాయకులు చెప్పే మాయ మాటలకు మోసపోవద్దన్నారు. వైసీపీలో ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు ఇస్తామన్నా బానిస బతుకు వద్దనుకొని సీట్లను తృణప్రాయంగా తోసి బయటకు వచ్చానని పేర్కొన్నారు. నాయకులు చేనేత మల్లి, శివకుమార్, దేవేంద్ర, మిన్నప్ప, బిజ్జే నాగరాజు, గోవిందు, ఈరన్న, సుందరరాజు, రంగస్వామిగౌడ్, కటారి రాజేంద్ర, తురేగల్ నజీర్, జయన్న కౌన్సిలర్లు రామదాసు గౌడ్, దయాసాగర్‌లు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి 200 మంది టీడీపీలో చేరిక : కలుగొట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచు రామలింగడు, వైసీపీకి చెందిన 200 మంది నాయకులు, కార్యకర్తలు బీవీ స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీడీపీలో చేరారు. వీరికి ఆయన కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు.



బీవీ సమక్షంలో టీడీపీలో చేరుతున్న కలుగొట్ల వైసీపీ నాయకులు

బీవీని సన్మానించిన దివ్యాంగులు: దివ్యాంగుల హక్కులను హరించిన వైసీపీని గద్దెదించేందుకు సిద్ధంగా ఉన్నామని దివ్యాంగుల సంక్షేమ సంఘం జేఏసీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు బీసీ నాగరాజు అన్నారు. టీడీపీ అభ్యర్థి బీవీ జయనాగేశ్వరరెడ్డిని సంఘం ఆధ్వర్యంలో సభ్యులంతా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు ఉరుకుందు, ఎర్రిస్వామి, వీరేష్, రంజాన్, ముస్తాక్, నరసింహులు, రామకృష్ణ, విశ్వనాథ్, శేఖర్‌గౌడు, రంగన్న, భీమన్న, కేశన్న, ఈరన్నగౌడు పాల్గొన్నారు.

బసవేశ్వర విగ్రహ ఏర్పాటుకు కృషి చేయాలి : ఎమ్మిగనూరు పట్టణంలో విశ్వగురు బసవేశ్వర విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని తాలుకా బసవేశ్వర వీరశైవ సంక్షేమ సంఘం నాయకులు నాగరాజుగౌడు, ఎస్.మూర్తి, టైలర్ పరమేష్, ఈరన్న, దేవేంద్రప్ప, ఆదెప్ప, రఘు కోరారు. ఈ మేరకు బీవీ జయనాగేశ్వరరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.

ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చూపిస్తాం

- డాక్టర్ పార్థసారథి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు

ఆదోని/ఆదోని టౌన్, ఏప్రిల్ 15: ఒక్క అవకావం ఇవ్వండి... నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని కూటమి అభ్యర్థి డాక్టర్ పార్థసారథి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు అన్నారు. సోమవారం దిబ్బనకల్లు, సలకలకొండ గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడుతో కలిసి ఇంటింటికి తిరిగి తమకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కమలం గుర్తుపై ఓటేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జనసేన పార్టీ ఇన్‌చార్జి మల్లప్ప, టీడీపీ సీనియర్ నాయకులు దేవేంద్రప్ప, మదిరె భాస్కర్ రెడ్డి, రామస్వామి, శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మన్న పాల్గొన్నారు.

జనసైనికుల ఆత్మీయ సమ్మేళనం : జనసేన ఇన్‌చార్జి మల్లప్ప ఆధ్వర్యంలో ఉమ్మడి పార్టీల ఎన్నికల కార్యాలయంలో జనసైనికుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. టీడీపీ ఇన్‌చార్జి మీనాక్షి నాయుడు, సీనియర్ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్‌తో కలిసి దిబ్బనకల్, సలకలకొండ గ్రామాలలో ప్రచారంలో పాల్గొన్నారు.

ముస్లిం పెద్దలతో సమావేశం : పట్టణంలోని ముస్లిం పెద్దలతో బీజేపీ జాతీయ కార్యదర్శి మైనారిటీ మోర్చా నాయకురాలు మోమిన్ షబానా కలిసి మాట్లాడారు. అన్ని మతాలను సమానంగా చూసే ఏకైక పార్టీ బీజేపీ అని, అపోహలు వీడి బీజేపీకి పట్టం కట్టాలని కోరారు. టీడీపీ సీనియర్ మైనారిటీ నాయకులు కేఎండీ అల్తాఫ్ హుసేన్ పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి : ఆర్డీఓ రామలక్ష్మి



మాట్లాడుతన్న ఆర్వో రామలక్ష్మి

పత్తికొండ, ఏప్రిల్ 15 : నోటిఫికేషన్‌రోజు నుంచి ఎన్నికల నిర్వహణ టీంలు ప్రతి విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆర్వో రామలక్ష్మి సూచించారు. సోమవారం పత్తికొండ ఆర్వో కార్యాయలంలో ఎంసీసీ, ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ, వీవీటీ, వీఎస్‌టీ టీంలతో ఆమె సమావేశం నిర్వహించారు. 18వతేదీ ఎన్నికల నోటిఫికేషన్ రోజు మొదలుకొని పోలింగ్‌ముగిసే వరకు ప్రతిటీం పూర్తిస్థాయిలో పనిచేయాలన్నారు. అభ్యర్థుల ర్యాలీలు మొదలుకొని వారు చేస్తున్న ఖర్చులపై వీడియోలను చిత్రీకరించాలన్నారు. నియోజకవర్గంలోని అమకతాడు టోల్‌ప్లాజా, మద్దికెర హరితాగోడౌన్స్, ఎర్రగుడి చెరువు తండాలవద్ద మూడుచెక్‌పోస్టులను ఏర్పాటు చేశామని, వేరే ప్రాంతాల నుంచి నగదు తరలింపుతోపాటు వివిధ అంశాలపై చెక్‌పోస్టులవద్ద వాహనాల తనిఖీ ఉంటుందని పేర్కొన్నారు.

నేడు నందమూరి బాలకృష్ణ పర్యటన

ఎమ్మిగనూరు, ఏప్రిల్ 15: ఎమ్మిగనూరు, మంత్రాలయ నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్న టీడీపీ అభ్యర్థులు బీవీ జయనాగేశ్వరరెడ్డి, రాఘవేంద్రరెడ్డి గెలుపుకోసం నందమూరి బాలకృష్ణ మంగళవారం ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లో స్వర్ణాంధ్ర సాకార యాత్ర చేపట్టనున్నారు. మధ్యాహ్నం 2.గంటలకు గోనెగండ్ల మండలం వేముగోడు నుంచి బాలకృష్ణ రోడ్‌షో ప్రారంభం అవుతుంది. అదే మండలంలోని పుట్టపాశం, హెచ్.కైరవాడి, గోనెగండ్లకు మధ్యాహ్నం 3.30కు చేరుకుంటారు. అక్కడి నుంచి ఎమ్మిగనూరు మండలం ఎర్రకోటమీదుగా ఎమ్మిగనూరు పట్టణంలోని శివ సర్కిల్‌కు సాయంత్రం 4గంటలకు చేరుకొని, 5.గంటలకు సోమప్ప సర్కిల్ 5.10గంటలకు కూరగాయల మార్కెట్, 5.20 కు ముగతి క్రాస్‌రోడ్డు సాయంత్రం 5.30గంటలకు ధర్మాపురం మీదుగా హాలహర్వి రోడ్‌షో ముగియనుంది. అక్కడి నుంచి మంత్రాలయం మీదుగా మండల కేంద్రమైన కోసిగికి సాయంత్రం 6 గంటలకు చేరుకొని అక్కడ రోడ్‌షో నిర్వహిస్తారు.

గ్రామాల్లో పర్యటించిన డీఎస్పీ

ఎమ్మిగనూరు రూరల్, ఏప్రిల్15: మండల పరిధిలోని పార్లపల్లి, గువ్వలదొడ్డి, కలుగొట్ల, కె.నాగలాపురం గ్రామాల్లో ఎమ్మిగనూరు డీఎస్పీ సీతారామయ్య , ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డిలు విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో డీఎస్పీ మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఎవరైనా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలు అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రజలు శాంతియుతంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు. ఎక్కడైనా చట్టవిరుద్ధ పనులు జరిగితే తమ దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు తథ్యం : వైకుంఠం శివప్రసాద్

ఆలూరు, ఏప్రిల్ 15: సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు కావడం తథ్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ అన్నారు. టీడీపీ అధిష్ఠానం ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శిగా వైకుంఠం శివప్రసాద్‌ను నియమించడంతో నాయకులు కార్యకర్తలు ఘనంగా ఆయనను సన్మానించారు. రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి అత్యధిక సీట్లను కైవసం చేసుకుంటుందన్నారు. చంద్రబాబు ఆదేశాల మేరకు ఆలూరులో వీరభద్ర గౌడ్, ఎంపీ అభ్యర్థి బస్తీపాటి నాగరాజును గెలిపించుకుని ఆలూరులో టీడీపీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట టీడీపీ నాయకురాలు వైకుంఠం జ్యోతి, అరికేర సర్పంచు నాగరాజు, టీడీపీ మండల కన్వీనర్ అశోక్, యాదవ్, గోవింద్, ప్రకాష్, రాము, నరస్న ఉన్నారు.

మోదీ పాలన పతనం ఖాయం : సీపీఐ

పత్తికొండ టౌన్, ఏప్రిల్ 15: దేశంలో మోదీ పాలన విధానాలతో ప్రజలు విసుగు చెందారనీ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మోదీ పాలన పతనం ఖాయమని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక సీఆర్ భవన్‌లో సీపీఐ జిల్లా కౌన్సిల్ సమావేశం నబీ రసూల్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముప్పాల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ పాలనను అంతమొందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇండియా కూటమి బలపరుస్తున్న సీపీఐ పత్తికొండ అభ్యర్థి రామచంద్రయ్యను గెలిపించాలని కోరారు. పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు.

సంక్షిప్త సమాచారం

ఘనంగా వెంకటేశ్వరుని విగ్రహ ప్రతిష్ఠాపన

ఆదోని (అగ్రికల్చర్), ఏప్రిల్ 15: పట్టణంలోని ఎస్‌కేడీ కాలనీ 8వ రోడ్డులోని సత్యనారాయణ స్వామి ఆలయంలో సోమవారం వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఘనంగా జరిగింది. మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు, హోమాలు, నవగ్రహపూజ, గణపతి హోమం నిర్వహించారు. ఉదయం ఆలయంలో విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు గిరిరాజాచార్యులు తెలిపారు.

బాబుతోనే రాష్ట్రాభివృద్ధి

తుగ్గలి, ఏప్రిల్ 15: టీడీపీ అధినేత చంద్రబాబుతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం సమకూరి రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకట్రాముడు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మనోహర్ చౌదరి, సీనియర్ నాయకులు వెంకటస్వామి అన్నారు. సోమవారం మండలంలోని అమీనాబాద్, గిరిగిట్ల గ్రామాల్లో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని నిర్వహించి టీడీపీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు.

పాలకుల వల్లే అభివృద్ధికి దూరం

ఆదోని రూరల్, ఏప్రిల్ 15 : ఆదోని అన్ని రంగాల్లో వెనుకపడడానికి ప్రధాన కారణం పాలకులేనని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు అన్నారు. సీపీఎం అనుబంధ పక్షాలతో ఎన్జీఓస్ హోమ్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం కరువుకు, వలసలకు నిలయంగా మారిందని, ఇలా వెనుకపడడానికి ప్రధాన కారణం పాలకులేనని స్పష్టం చేశారు. సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి, పరిశ్రమలు స్థాపించి వలసలను నివారించాలని డిమాండ్ చేశారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

ఆదోని రూరల్, ఏప్రిల్ 15 : కర్ణాటక నుంచి అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఇస్వీ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. కర్ణాటకకు చెందిన వెంకటేశులు, హొళగుందకు చెందిన చిదానందను అదుపులోకి తీసుకొని వారి నుంచి 12 మద్యం బాక్సులను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్.ఐ శ్రీనివాసులు తెలిపారు.

టీడీపీ విజయానికి కృషి చేయాలి

మద్దికెర, ఏప్రిల్ 15: ఆలూరు టీడీపీ అభ్యర్థి వీరభద్రగౌడ్ విజయానికి కృషి చేయాలని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించినట్లు తాలుకా సీనియర్ టీడీపీ నాయకులు కటారుకొండ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ అధినేత చంద్రబాబును కలిశానని, టీడీపీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని, అభ్యర్థి విజయం కోసం పని చేయాలనిసూచించారని పేర్కొన్నారు.

పేదలపై జగన్ కక్ష సాధింపు

మద్దికెర, ఏప్రిల్ 15: పేదలపై సీఎం జగన్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ అనేక సంక్షేమ పథకాలు రద్దు చేశారని, వైసీపీ వికృత చర్యలకు అనేక మంది పేదలు బలయ్యారని. తాలుకా టీడీపీ నాయకులు హోసూరు నరసింహులు యాదవ్, రామానాయుడు, మాజీ జడ్పీటీసీ పి.పురుషోత్తం చౌదరి, జమేదార్ రాజన్న యాదవ్, మాజీ ఎంపీపీ పద్మావతి అన్నారు. సోమవారం మదనంతపురంలో టీడీపీ మండల అధ్యక్షుడు శివప్రసాద్ యాదవ్ అధ్యక్షతన జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ



టీడీపీ జెండా ఎగురవేస్తాం

మంత్రాలయం నియోజకవర్గంలో సుపరిచితమైనది దివంగత మాజీ ఎంపీపీ, కేడీసీసీబీ మాజీ చైర్మన్ మాధవరం రామిరెడ్డి కుటుంబం. నియోజకవర్గంలో బలమైన బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు. తండ్రి రామిరెడ్డి రాజకీయ వారసత్వం పునికిపుచ్చుకొని రాజకీయ అరంగ్రేటం చేశారు ఆయన తనయుడు మాధవరం నల్లగౌని రాఘవేంద్రరెడ్డి. అక్షరాస్యత, అభివృద్ధిలో వెనుకబడిన ఈ నియోజకవర్గంలో అత్యధికులు బీసీ, ఎస్సీ, మైనార్టీ వర్గాలే. బీసీలలో వాల్మీకి సామాజికవర్గం వారే అధికంగా ఉన్నారు. మంత్రాలయం నియోజకవర్గంగా ఏర్పడిన తరువాత మూడు పర్యాయాలు ఎన్నికలు జరిగితే.. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వై.బాలనాగిరెడ్డి ఎమ్మెల్యేగా గెలుస్తూ వచ్చారు. అత్యధికంగా ఉన్న బీసీలను చట్టసభలకు (అసెంబ్లీ)కి పంపాలనే మహోన్నత ఆశయంతో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నేత నారా లోకేశ్ బీసీ సామాజిక వర్గానికి చెందిన మాధవరం నల్లగౌని రాఘవేంద్రరెడ్డిని టీడీపీ అభ్యర్థిగా ఎంపిక చేశారు. రెడ్డిపై ఓ బీసీని పోటీకి దింపడం చంద్రబాబు తీసుకున్న రాజకీయంగా చారిత్రాత్మక నిర్ణయమని విశ్లేషకులు అంటున్నారు. మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన వై.బాలనాగిరెడ్డి ఈ నియోజకవర్గానికి చేసింది శూన్యం. ఈ ప్రాంతంలో కరువు, వలసలు నివారించాలనే లక్ష్యంగా టీడీపీ ప్రభుత్వంలో నాటి సీఎం చంద్రబాబు రూ.1,986 కోట్ల నిధులు ఇచ్చి ఆర్డీఎస్ కుడి కాలువ ప్రాజెక్టుకు శ్రీకారం చుడితే.. జగన్ ప్రభుత్వం వచ్చాక ఆపేశారు. ఆ ప్రాజెక్టు కోసం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కనీసం కూడా బాధ్యత తీసుకోలేదు. ఇసుక, మద్యం మాఫియాను పెంచి పోషించారు. బీసీ నాయకులు ఎదగకుండా ప్రతి మండలానికి ఓ రెడ్డి నాయకుడిని ఇన్‌చార్జిగా పెట్టి పెత్తందారి పాలన సాగించారు. ఏ పల్లెకు వెళ్లినా అభివృద్ధి మచ్చుకైనా కనిపించడం లేదు. బీసీలు ముఖ్యంగా వాల్మీలకుపై విశ్వాసంతో చంద్రబాబు నాకు టికెట్ ఇచ్చారు. ఒక్క చాన్స్ ఇచ్చి.. మీ ఓటుతో ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపండి.. అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తాను. ప్రతి పల్లెకు తాగునీరు, సాగునీరు, పేదలందరికీ ఇంటి పట్టా, పక్కా ఇళ్లు, ఇంటింటా సూపర్ సిక్స్ పథకాలు అందించే బాధ్యత తీసుకుంటాను. మంత్రాలయం నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని టీడీపీ అభ్యర్థి మాధవరం నల్లగౌని రాఘవేంద్రరెడ్డి ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో వెల్లడించారు. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి నాయకులు సమన్వయం, సమష్టి కృషితో విజయం సాధిస్తాం.. మంత్రాలయం కోటపై పసుపు జెండా ఎగురవేయడం ఖాయమంటూ ధీమా వ్యక్తం చేశారు. పెత్తందారులు పాలనలో పల్లె ప్రజలు విసిగిపోయారు.. మార్పు తథ్యం అంటున్న రాఘవేంద్రరెడ్డితో ఆంధ్రజ్యోతి చేసిన ఇంటర్వ్యూ ముఖ్యాంశాల్లోకి వెళితే..

- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి చేసిన అభివృద్ధి శూన్యం
- ఇసుక, మద్యం మాఫియాను పెంచి పోషించారు
- టీడీపీ చేపట్టిన ఆర్డీఎస్ ప్రాజెక్టును ఆపేశారు
- ఒక్క చాన్స్ ఇవ్వండి.. అభివృద్ధి ఏమిటో చూపిస్తా
- పెత్తందారుల పాలనకు స్వస్తి చెబుదాం
- కరువు, వలసల నివారణ ప్రధాన అజెండా
- పల్లెల్లో తాగు నీరు, రోడ్లు
- పేదలందరికీ ఇంటి పట్టా.. పక్కా ఇళ్లు
- ప్రతి ఇంటికీ 'సూపర్ సిక్స్' పథకాలు
- టీడీపీ-జనసేన-బీజేపీ సమష్టి కృషితో విజయం తథ్యం
- మంత్రాలయం టీడీపీ అభ్యర్థి మాధవరం నల్లగౌని రాఘవేంద్ర రెడ్డి





ప్రజలకు అభివాదం చేస్తున్న రాఘవేంద్రరెడ్డి

కర్నూలు, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి)/మంత్రాలయం:

● టీడీపీ టికెట్ రావడంపై ఎలా ఫీల్ అవుతున్నారు..?

● టీడీపీ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి : బీసీలను ముఖ్యంగా వాల్మీకులను మా టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు టికెట్ ఇచ్చారు. జన్మలో మరవలేని ఆనందం ఇది. మా నాన్న కేడీసీసీబీ మాజీ చైర్మన్ దివంగత మాధవరం రామిరెడ్డి 2009లో ప్రజారాజ్యం టికెట్‌పై పోటీ ఓడిపోయారు. అధినేత చంద్రబాబు, యువనేత లోకేశ్ మాపై ఎంతో నమ్మకం ఉంచి ఓ రెడ్డి సామాజిక వర్గంపై పోటీకి దింపారు. నియోజకవర్గంలో టీడీపీ-జనసేన-బీజేపీ నాయకులను సమన్వయం చేసుకొని సమష్టి కృషితో విజయం సాధిస్తాం.. మంత్రాలయం కోటపై పసుపు జెండా ఎగురవేసి మా నాన్న కలను సాకారం చేసుకుంటాం.

● ప్రచార ఏర్పాట్లు ఎలా సాగుతున్నాయి..

● రాఘవేంద్రరెడ్డి: ప్రచారం జోరుగా సాగుతోంది. ఎక్కడికి వెళ్లినా అనూహ్య స్పందన వస్తోంది. మా నియోజకవర్గంలో 2.05 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. బీసీ ఓటర్లే అధికంగా ఉన్నారు. వారిలో వాల్మీకి సామాజికవర్గం ఓటర్లు 85 వేలకు పైగా ఉన్నారు. నియోజకవర్గంలో పెత్తందారుల పాలనకు స్వస్తి చెప్పి సామాజిక ప్రజా పాలనకు శ్రీకారం చుడుతాం. ప్రతి క్షణం సద్వినియోగం చేసుకొని ప్రతి ఓటరును కలుస్తాం. ఆ దిశగా ప్రణాళిక సిద్ధం చేసుకున్నాం. ప్రజలు మార్పును కోరుకుంటున్నారు.

● దొంగ ఓట్లు అరికట్టేందుకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు..?

● రాఘవేంద్రరెడ్డి: వైసీపీ నాయకులు ప్రజలపై నమ్మకం లేక అడ్డదారుల్లో గెలవాలనే దురుద్దేశంతో దొంగ ఓట్లు చేర్పించినట్లు గుర్తించాం. మా నాయకులు, కార్యకర్తలు గుర్తించి కొంతమేర తొలగించాం. పోలింగ్ రోజు పక్కాగా అడ్డుకుంటాం.

● అధికార పార్టీ వ్యూహాలను ఎలా ఎదుర్కొంటారు?

● రాఘవేంద్రరెడ్డి: కోసిగి, మంత్రాలయం, కౌతాళం, పెద్దకడుబూరు మండలాల్లో కొందరు వలంటీర్లు రాజీనామా చేశారు. వాళ్లకు వలంటీర్లు ఉంటే మనకు టీడీపీ సైన్యం ఉంది. మాకు తోడుగా జనసేన, బీజేపీ సైనికులు కూడా కలిసి వచ్చారు. ప్రభుత్వం డబ్బుతో జీతాలు తీసుకున్న వలంటీర్లు ప్రజా సేవకే అంకితం కావాలని కోరుతున్నాను. వచ్చేది టీడీపీ ప్రభుత్వమే.. వలంటీర్ల జీతం రూ.10 వేలకు పెంచుతామని మా అధినేత చంద్రబాబు స్పష్టమైన హామీ ఇచ్చారు. రాజకీయాల జోలికి వెళ్లి మీ భవిషత్తు నాశనం చేసుకోకండని వలంటీర్లను కోరుతున్నాను.

● ప్రజల నుంచి స్పందన ఎలా ఉంది..?

● రాఘవేంద్రరెడ్డి : ఏ గ్రామానికి వెళ్లినా ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోంది. 15 ఏళ్లుగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి పెత్తందారి పాలనలో ప్రజలు విసిగిపోయారు. మార్పు కోసం ఎదురు చూస్తున్నారు. మూడు పర్యాయాలు బాలనాగిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే చెప్పుకోవడానికి శాశ్వతమైన ఒక్క అభివృద్ధి పనైనా చేశారు..? ఆయనకు ఓట్లు ఎందుకు వేయాలని ప్రజలే ప్రశ్నిస్తున్నారు. నియోజకవర్గంలో బాలనాగిరెడ్డి.. రాష్ట్రంలో జగన్ అరాచక పాలన పోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

● సమస్యల పరిష్కారానికి మీ ప్రణాళిక ఏంటి?

● రాఘవేంద్రరెడ్డి : నియోజకవర్గం ఆనుకొని తుంగభద్ర నది ప్రవహిస్తోంది. ఎల్లెల్సీ ఉంది. టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన గురురాఘవేంద్ర ప్రాజెక్టు, పులికనుమ ఎత్తిపోతల పథకాలు ఉన్నా ఇప్పటికీ గ్రామాల్లో తాగు, సాగునీరు అందడం లేదంటే మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన బాలనాగిరెడ్డి నిర్లక్ష్యమే అని స్పష్టంగా తెలుస్తోంది. ఈ ప్రాంతం అభివృద్ధి చెందితే తన పెత్తందారి వ్యవస్థకు పూనాదులు కదులుతాయని సమస్యను సమస్యగానే తొక్కిపెట్టారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే తొలి ప్రాధాన్యత సాగు, తాగునీటి పథకాలు నిర్మాణం తీసుకుంటాను. ఆర్డీఎస్ కుడి కాలువ పూర్తి చేస్తాం. గురురాఘవేంద్ర ఎత్తిపోతల పథకాలు నిర్వహణకు నిధులు రప్పించి వినియోగంలోకి తెస్తాం. ఎల్లెల్సీ ఆయకట్టు వాటా నీటి కోసం అవసరమైతే కాలువపైనే నిద్రపోతాను. సూపర్ సిక్స్ వరాల్లో ఇంటింటికి తాగునీరిస్తామని మా మేనిఫెస్టోలోనే ఉంది. ఈ నిధులు సద్వినియోగం చేసుకొని నాలుగు మండలాల్లో అదనపు ఎస్ఎస్ ట్యాంకులు నిర్మిస్తాం. పల్లెపల్లెనా సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం చేస్తాం. సామాన్యుడికి అధికారం ఇస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తాను.


● మీ విజయానికి వ్యూహాలు ఏమిటీ..?:

● రాఘవేంద్రరెడ్డి : మా అధినేత చంద్రబాబు విజన్, ప్రధాని మోదీ ఇమేజ్, జనసేన అధినేత పవన్ కమిట్మెంట్ మా విజయ వ్యూహాలు. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి విజయం సాధించే బలమైన జట్టు. 2009 ముందు వరకు మంత్రాలయం ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఉండేది. 1983 నుంచి 2004 వరకు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న దివంగత మాజీ మంత్రి బీవీ మోహన్‌రెడ్డి, ఆనాటి మంత్రాలయం ఎంపీపీగా మా నాన్న మాధవరం రామిరెడ్డితో కలిసి రాజకీయాల్లో తిరగడం వల్ల పల్లె పల్లెల్లో సమస్యలు తెలుసు. ప్రజలతో సంబంధాలు ఉన్నాయి. నియోజకవర్గం ఏర్పడిన తరువాత ఎమ్మెల్యేగా గెలిచిన బాలనాగిరెడ్డి అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోలేదు. తాజాగా ప్రజలు మార్పు, ప్రగతి కోరుకుంటున్నారు. అవే నా విజయం వ్యూహాలు.

● మీ ప్రత్యర్థి ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డిపై వస్తున్న అవినీతి ఆరోపణలపై ఎలాంటి పోరాటం చేస్తారు..?

● రాఘవేంద్రరెడ్డి : ప్రజలు మూడు పర్యాయాలుగా బాలనాగిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఏ సాధించారు..? ప్రభుత్వం ఇచ్చే పథకాలు కాదని ఆయన చెప్పుకోవడానికి శాశ్వతమైన ఒక్క ప్రాజెక్టు అయినా తెచ్చారా..? ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సాధించిన అభివృద్ధి ఏమిటంటే.. ఇసుక, మద్యం మాఫియాను పెంచి పోషించడం. రాజకీయంగా బీసీలను అణగదొక్కి మండలానికి ఒక రెడ్డిని ఇన్‌చార్జిగా పెట్టి పెత్తందరి పాలన సాగించడం.. ఏ పల్లెలో చూసిన వైసీపీ నాయకుల భూ దందాలు, సెటిల్మెంట్లు, ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం, మట్కా జూదం.. ఇదే ఆయన సాధించిన అభివృద్ధి. ఇవి ప్రజలకు తెలుసు. రెడ్ల భయంతో బయట పడడం లేదు. ఓటు రూపంలో నిశబ్ధ విప్లం తథ్యం. ఎమ్మెల్యే, ఆయన మండలాల ఇన్‌చార్జిలుగా నియమించిన షాడో ఎమ్మెల్యేల అక్రమాలు, దందాలు, దౌర్జన్యాలు ప్రజలకు వివరిస్తాను.

● మీరు ఎమ్మెల్యేగా గెలిచాక చేపట్టే అభివృద్ధి పనుల గురించి వివరిస్తారా..?



● రాఘవేంద్రరెడ్డి: 1. టీడీపీ, చంద్రబాబుకు పేరు వస్తుందనే అక్కసుతో వైసీపీ ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ఆర్డీఎస్ కుడి కాలువ పనులు పూర్తి చేస్తాం.

☛ గురురాఘవేంద్ర ఎత్తిపోతల పథకాలు నిర్వహణకు అవసరమైన నిధులు తెప్పించి మరమ్మతులు చేయిస్తాను. ప్రతి ఏటా తుంగభద్ర వరద జలాలు ఎత్తిపోసి ఎల్లెల్సీ ఆయకట్టుకు సాగునీరు అందిస్తాను

☛ తుంగభద్ర నది ఆధారంగా నిర్మించిన ఎన్‌ఏపీ సమగ్ర రక్షిత తాగునీటి పథకాలకు ఎస్ఎస్ ట్యాంకులు లేవు. సర్వే చేయించి ఎస్ఎస్ ట్యాంకులు నిర్మాణం. ఇంటింటికి కుళాయి ఏర్పాటు చేసి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం

☛ దక్షిణాది అధ్యాత్మిక కేంద్రంగా దినదినాభివృద్ధి చెందుతున్న మంత్రాలయంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు, పట్టణం సుందరంగా తీర్చిదిద్దుతాను.

☛ ఎల్లెల్సీ వాటా జలాలు రప్పించి కౌతాళం, పెద్దకడుబూరు, మంత్రాలయం, కోసిగి మండలాల్లో చివరి ఆయకట్టుకు సాగునీరు ఇచ్చే బాధ్యత తీసుకుంటాను

☛ తుంగభద్ర నది నీటిని ఉపయోగించి సాగు నీరు అందించేందుకు అవసరమైన గ్రామాల్లో ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు

☛ కరువు, వలసల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధ్యాయనం చేసి ఆ దిశగా ముందుకు వెళ్తాను

☛ గ్రామాల్లో అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం పట్టా. పక్కా ఇళ్లు, వృద్ధులు, 50 ఏళ్లు పైబడిన బీసీలకు ఇంట్లో అర్హులు ఎందరు ఉంటే అందరికి రూ.4 వేలు పింఛను అందేలా ప్రత్యేక బాధ్యతగా తీసుకుంటాను

☛ తుంగభద్ర - మేళిగనూరు వయా సాతనూరు, హాల్వి, కుంబళనూరు, కోసిగి-హాల్వి, ఎమ్మిగనూరు-కోసిగి వయా మాలపల్లి ప్రధాన రోడ్లను ఆధునికీకరణకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటాను.

☛ మా అధినేత చంద్రబాబు, యవనేత చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి యువతకు ఉపాధి కల్పించే పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేస్తాను. ఏ అవకాశం ఉన్నా ఆ దిశగా ఓ సేవకుడిలా కష్టపడుతాను.

☛ గ్రామాల్లో ప్రతి ఇంటికి కుళాయి, మరుగుదొడ్లు ఏర్పాటు చేయించి మహిళల ఆత్మగౌరవం పెంచుతాం.


మీ దృష్టికి వస్తున్న సమస్యలు వివరిస్తారా..?

● రాఘవేంద్రరెడ్డి: మంత్రాలయం, కోసిగి, పెద్దకడుబూరు, కౌతాళం మండలాల్లో ఏ పల్లెకు వెళ్లినా తాగునీరు, రోడ్లు, అర్హులైన నిరుపేదలక పక్కా ఇళ్లు, వృద్ధులకు పింఛన్లు వంటి సమస్యలు ప్రజలు ఏకరువు పెడుతున్నారు. కరువు, వలసలు నివారణకు ఆర్డీఎస్ ప్రాజెక్టు పూర్తి చేయాలని, ఎల్లెల్సీ నుంచి సక్రమంగా సాగునీరు ఇవ్వాలని వివరిస్తున్నారు.

● మంత్రాలయం అంటే గుర్తుకొచ్చేది కరువు, వలసలు. వీటి నివారణకు ప్రణాళికలు ఏమిటి..?

● రాఘవేంద్రరెడ్డి: మా యువనేత లోకేశ్ పాదయాత్ర సందర్భంగా వలసలు వెళ్తున్న గ్రామీణులను చూసి చలించిపోయారు. వలసల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఆలోచిస్తున్నారు. తుంగభద్ర జలాలు సద్వినియోగం చేసుకునే ప్రాజెక్టులు పూర్తి చేయడంతోపాటు అవసరమైన మేరకు ఎత్తిపోతల పథకాలు నిర్మిస్తే.. సాగు నీరు అందుతుంది. ఊళ్లోనే పనులు ఉంటే వలసలు ఆపవచ్చు. దీనిపై ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని ఆ దిశగా ముందుకు వెళ్తాం.

● రాజకీయాల్లోకి రావడానికి స్ఫూర్తితో ఎవరు.. ఎందుకు రావాలనుకున్నారు..?



● రాఘవేంద్రరెడ్డి : దివంగత మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి, మా నాన్న దివంగత మాధవరం రామిరెడ్డిలే నాకు, మా సోదరులకు రాజకీయాల్లో రావడానికి స్ఫూర్తి. బీసీ నాయకుడిగా మా నాన్న బీసీలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకు రావాలని తపించేవారు. ఆయన ఆశయ సాధన కోసమే రాజకీయాల్లో వచ్చాను. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం చంద్రబాబు టికెట్ ఇచ్చే మా నాన్న ఆశయాలకు జీవం పోశారు.

● టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నేతలను సమన్వయం చేసుకుంటూ ఎలా ముందుకు వెళ్తారు..?

● రాఘవేంద్రరెడ్డి : మా నియోజకవర్గంలో ఎలాంటి సమస్య లేదు. సమన్వయంతో ముందుకు వెళ్తున్నాం. మా కూటమి ఏకైక లక్ష్యం సైకో జగన్‌ను ఇంటికి పంపించాలి.. విధ్వంస పాలనకు స్వస్తి చెప్పడం. టీడీపీ సారథ్యంలో రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటు తథ్యం. కూటమి సమిష్టి కృషితో మంత్రాలయంలో టీడీపీ పసుపు జెండా ఎగురవేదయం ఖాయం.



● టీడీపీ అధినేత ఇస్తున్న బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీకి ప్రజల నుంచి ఎలాంటి స్పందన వస్తోంది.?!

● రాఘవేంద్రరెడ్డి: మహిళాలోకం నుంచి ఊహించని స్పందన వస్తోంది. చంద్రబాబు సీఎం అయితేనే మహిళల ఆర్థిక ప్రగతి సాధ్యమని భావిస్తున్నారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు దగ్గరయ్యాయి. పేదలు ధనవంతులు కావాలంటే చంద్రబాబు సీఎం కావాలని ప్రజలు విశ్వసిస్తున్నారు. మహాశక్తి పథకం ద్వారా మహిళలకు నెలకు రూ.1,500 (ఒక ఇంట్లో 18 ఏళ్లు పైబడిన ఎందరుంటే అందరికీ) ఇంట్లో చదువుకునే పిల్లలు అందరికి ఒక్కొక్కరికి రూ.15వేలు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, అన్నదాత పథకం కింద రైతుకు ఏడాదికి రూ.20వేలు సాయం, ఇంటింటికి కొళాయి, యువగళం పథకం ద్వారా 20 లక్షల ఉపాధి అవకాశాలు, లేదా రూ.3 వేల నిరుద్యోగ భృతి.. సూపర్ సిక్స్ పథకాలపై విస్తృత ప్రచారం చేస్తున్నాము. బాబు రావాలంటే.. బాబు రావాలని యువత విశ్వసిస్తున్నారు.

● మీ కుటుంబ రాజకీయ నేపథ్యం వివరిస్తారా..?

● రాఘవేంద్రరెడ్డి : మాది సామాన్య రైతు కుటుంబం. 1983లో ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారు. అదే సమయంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యేగా బీవీ మోహన్‌రెడ్డి విజయం సాధించారు. ఎన్టీఆర్ క్యాబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. బీవీ మోహన్‌రెడ్డి ఆహ్వానం మేరకు మా నాన్న టీడీపీలో చేరారు. రెండు పర్యాయాలు మంత్రాలయం ఎంపీపీగా సేవలు అందించారు. నా భార్య యశోదమ్మ జడ్పీటీసీగా, నేను, మా అమ్మ, మా తమ్ముడు రాఘునాథ్‌రెడ్డిలు మాధవరం సర్పంచులుగా పని చేశాం. పొలం నుంచి రాజకీయాల్లోకి అడుగు పెట్టిన మా కుటుంబం ప్రజా సేవలో ముందుకు వెళ్తోంది.



రాఘవేంద్రరెడ్డికి ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు

మీ బాల్యం.. విద్య, వివాహం, కుటుంబం వివరాలు..?



● రాఘవేంద్రరెడ్డి: మా స్వగ్రామం మాధవరం. ఇక్కడే ఎంపీయూపీ స్కూల్‌లో 1-7వ తరగతి వరకు, 8వ తరగతి తుంగభద్ర జడ్పీ హైస్కూల్లో చదివాను. ఓపెన్ స్కూల్ పరీక్షలు రాసి పదవ తరగతి, ఇంటర్ పూర్తి చేశాను. అమ్మ నాన్నలు రామిరెడ్డి, లక్ష్మమ్మలు, నేను, రాఘునాథ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డిలు ముగ్గురు సోదరులం. మా సోదరులే నాకు కొండంత బలం. నా భార్య యశోదమ్మ. మాకు కొడుకు రాకేశ్‌రెడ్డి, కూతురు ప్రియాంక సంతానం. కూతురుకు గత ఏడాది వివాహం చేశాను. సోదరుడు రఘునాథ్‌రెడ్డికి భార్య చంద్రిక, కొడుకు రంజిత్‌కుమార్‌రెడ్డి, కూతురు రమ్య, మరో సోదరుడు రామకృష్ణారెడ్డికి భార్య భారతి, కొడుకులు రాజారెడ్డి, రామోహ్మన్‌రెడ్డి ఉన్నారు. ఇది మా కుటుంబం. మా కుటుంబ సభ్యులు కూడా నా గెలుపు కోసం ఇంటింటి ప్రచారంలో పాల్గొంటున్నారు.



కార్యకర్తలతో మాట్లాడుతున్న మంత్రాలయం టీడీపీ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి



నారా చంద్రబాబునాయుడును కలిసిన రాఘవేంద్రరెడ్డి, తదితరులు



పెద్దకడబూరు ప్రచార సభలో మాట్లాడుతున్న రాఘవేంద్రరెడ్డి



టీడీపీ కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహిస్తున్న రాఘవేంద్రరెడ్డి